



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 28 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur








# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 28 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur







## వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

### ఏఐ హ్యాకథాన్ లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం



టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

**వివేకా హత్య కేసు... గూగుల్ టేకవుట్**

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్ధతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.

**తాటతీస్తాం!**

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో

వివరాలు 11లో..

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత

వివరాలు 11లో..

## ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- ప్రవాసాంధ్రుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యమన్న రవికుమార్
- రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలను భాగస్వాములను చేస్తామని వెల్లడి
- విదేశాల్లోని తెలుగు విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అమరావతిలో ఎన్నారై ఐకానిక్ టవర్ రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల మార్గనిర్దేశంలో పనిచేస్తానని స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ వేమూరు రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో వేదమంత్రోచ్చారణల

వివరాలు 11లో..

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

వివరాలు 11లో..

## ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాలపై హైకోర్టులో విచారణ
- కోర్టు ఆదేశాలు పాటించలేదని విద్యాశాఖపై పిటిషన్ దాఖలు
- దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం

ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో నియామకాల జాప్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో విఫలమ య్యారంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 11లో..



## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు
- హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డ సైన్యం
- భారీగా దెబ్బతిన్న భవనాలు, పలువురికి గాయాలు

ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ తన దృష్టిని లెబనాన్ వైపు సారించింది. శుక్రవారం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన భూగర్భ స్థావరాలపై అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ చర్యతో ప్రాంతీయంగా

వివరాలు 11లో..



## ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర దుమారం
- భగ్గుమన్న హిరోషిమా, నాగసాకి బాధితులు
- ఇది చాలా విచారకరం అన్న నాగసాకి మేయర్
- ట్రంప్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హిరోషిమాలో నిరసనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర వివాదాన్ని రేపాయి. ఇరాన్‌పై అమెరికా ఇటీవల జరిపిన సైనిక దాడులను, రెండో ప్రపంచ యుద్ధాన్ని ముగించిన హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడులతో పోల్చడంపై జపాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలపై అణుబాంబు దాడి బాధితులు, అధికారులు, ప్రజల నుంచి

వివరాలు 11లో..

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని



వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై

వివరాలు 11లో..

- చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని
- దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి
- నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు

వివరాలు 11లో..



## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



వివరాలు 11లో..

- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

# యువకుని అనుమానాస్పద మృతి





**చింతూరు, పెన్ పవర్ జూన్ 27:**
చింతూరు మండలంలోని ఎర్రంపేట గ్రామంలో యువకుని అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. స్థానిక మేడేపల్లి సూర్యనారాయణ గారి చిన్న కుమారుడు మేడేపల్లి కృష్ణ చైతన్య (23) గురువారం రాత్రి తన సొంత ఇంటిలోని గదిలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని మృతిచెందాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న చింతూరు పోలీసులు మృతుని తండ్రి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

# నీళ్లు కోసం కన్నీళ్లు...
# అభివృద్ధి పేరుతో నిర్లక్ష్యం!"

**పునరావాస కాలనీల్లో నీటి కోసం పోరు-కన్నీళ్లుకు తడిచిన ఆశలు..**

**పోలవరం నిర్వాసితులకు 'నీరు' దూరం-అభివృద్ధి ఎవరికి?"**

**కాలనీలలో అభివృద్ధి పనులు నిల్-బిల్లులు మాత్రం ఫుల్...**

**ప్రతిసారీ వాగ్దానాలే... కానీ బిందెలో మాత్రం నీరుండదు...**







**దేవీపట్నం,పెన్ పవర్,జూన్27:**
పోలవరం ప్రాజెక్టును అభివృద్ధి ప్రతీకగా చూస్తూ, తమ భూములను త్యాగం చేసిన వేలాది కుటుంబాలు%ొ% నేడు కనీస జీవనాధారాలకు దూరంగా జీవిస్తున్నాయి. ఈ 'అభివృద్ధి' మాట పట్ల నమ్మకంతో ముందుకు వచ్చిన నిర్వాసితులకు ఇప్పుడు దొరికిందేమిటంటే %-% నిర్మాణాలు లేని ఇళ్లూ, నీటిలేని ట్యాంకులు, ప్రతిసారీ అధికారుల నిర్లక్ష్యమే.నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు బండబాలయ్యాయి. దేవీపట్నం మండల పరిధిలోని తొయ్యూరు,సీతారాం,
నాగులపల్లి,దండంగి,గనుగులగొంది,మూలపాడు,దేవీపట్నం,గిరిజ గ్రామాలు వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉంది. ముఖ్యంగా తాగునీటి సమస్య అక్కడి జనజీవితాన్ని శాసిస్తుంది.ఒక సమాజం స్థిరంగా ఉండాలంటే నీరు,విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు బలంగా ఉండాలి.కానీ ఈ కాలనీల్లో మాత్రం బోర్లు ఎండిపోయాయి, వాటర్ ట్యాంకులు మరుగున పడుతున్నాయి,ఇళ్లలో నీటి కనెక్షన్లే లేవు. నాలుగు రోజులకోసారి వచ్చే నీటి ట్యాంకర్లే ప్రజల మిగిలిన ఆశలు కూడా తుడిపారేస్తున్నాయి.ఉదయం అయిదు గంటలకే బిందెలతో క్యూలో నిలబడి నీళ్లు తీయాల్సిన మహిళలు.. పిల్లలు స్కూల్‌కి వెళ్ళకముందే బిందె నింపాల్సిన తల్లులు.. ఇదేనా అభివృద్ధి ఫలితం? వర్షాకాలంలో లీకేజీలు, డ్రైనేజీలేని పరిస్థితి..ఇవన్నీ కలిపి బాధితుల జీవితాన్ని మరింత చీకట్లోకి నెడుతున్నాయి.ప్రజలు ఎన్నిసార్లు తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు,అధికారులకు వివరించినా స్పందన లేకపోవడం మరింత బాధాకరం.ఇది కేవలం నీటి సమస్య కాదు.ఇది ప్రభుత్వ వ్యవస్థపై, పాలనపై నిలబడే ప్రశ్న. అభివృద్ధి ప్రయోజనాలు అందరికీ సమానంగా చేర్చాల్సిన బాధ్యతను పాలకులు మరిచిపోయారు.అభివృద్ధి కోసం తమ అన్నదమ్ముల్ని త్యాగం చేయించిన ప్రభుత్వాలు,కనీస నీటిని అందించలేకపోతే..ఈ అభివృద్ధి ఎవరి కోసం? ఎవరి బాగుకోసం?ఆంధ్రప్రదేశ్ చరిత్రలో పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమైందో..నిర్వాసితుల బాధలు కూడా అంతే ముఖ్యమైనవిగా పరిగణించాలి.అధికారులు కూడా కాంట్రాక్టర్లు వైపే మగ్గు చూపుతున్నారని,నిర్వాసిత కాలనీలు పూర్తికాకుండానే కాంట్రాక్టర్లకు బిల్లులు చేస్తున్నారని,అధికారులకు కాంట్రాక్టర్లు తైలం ఇస్తున్నారని నిర్వాసితులకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్వాసిత కాలనీలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగే వరకు కాంట్రాక్టర్ల బిల్లులు ఆపాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.కనీస నీటికోసం కన్నీళ్లు కారుస్తున్న ఈ కుటుంబాలకు,ఒక కవాటం తెరిచి,ప్రభుత్వం వెంటనే స్పందించి,నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాజులూరులో వైభవంగా జగన్నాధుని రథోత్సవం

**కాజులూరు, జూన్ 27 ,పెన్ పవర్**
ప్రతి ఏడాది పూరీ (ఒడిశా) లో అద్భుతంగా జరుపుకునే జగన్నాథుని రథోత్సవాన్ని పురస్కరించుకుని కాజులూరు మండల కేంద్రంలో కూడా శుక్రవారం రథోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కాజులూరు వేణుగోపాలస్వామి ఆలయం నుండి శ్రీ జగన్నాథుని రథాన్ని గ్రామ పురవీధుల మీదుగా ఊరేగించారు.ఈ రథయాత్రకు ఆలయ అర్చకులు శ్రీ



రాకుదుటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యం వహించారు. గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక యువత సహకారంతో రథోత్సవం అద్భుతంగా నిర్వహించబడింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి రథం లాగుతూ భక్తి ప్రదర్శించారు. రథయాత్ర సందర్భంగా గ్రామపు కోలాట బృందం ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన భక్తి గీతాలు భక్తులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామంలోని పురవీధులపై రథం శాంతమయంగా,సౌకర్యంగా సాగి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, గ్రామ సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి పుణ్యఫలాలు పొందారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 27 :**
పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకటశాస్త్రి, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# "చంద్రబాబు మోసాన్ని నిలదీయండి ప్రజల్లోకి వెళ్లండి"

**- వైఎస్ జగన్ పిలుపు**

**భారీగా హాజరైన పార్టీ నాయకులు**







**కాకినాడ, జూన్ 27, పెన్ పవర్:**
కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమై ప్రజలను మోసగించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు దశల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని జగన్ గారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.శుక్రవారం కాకినాడ సూర్య కళామందిరం లో జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బొత్స మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగిస్తోంది. ప్రతి వైసీపీ కార్యకర్త ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ, మోసం గ్యారంటీని ప్రజలకు వివరిస్తూ పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు.వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలతో ప్రజలు ఎన్నో లబ్ధులు పొందారని, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వాటిని కొల్లు చెడగొడుతోందని బొత్స ధ్వజమెత్తారు.

# గోదావరి పుష్కరాలు నాటికి పర్యాటకులకు అందుబాటులో హోమ్ స్టే

**బోటింగ్, రిసార్ట్స్, ఘాట్స్ అభివృద్ధిపై దృష్టి సారించాలి**

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూన్ 27:**
తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన ప్రాంతం అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ, ఇకో టూరిజంతో కూడిన ప్రణాళిక సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పర్యాటక, దేవాదాయ, ఆర్ ఎమ్ సి, కన్సల్టెంట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ గోదావరి పుష్కర్ ప్రాజెక్ట్ నేపథ్యంలో సమగ్ర అభివృద్ధి కోసం పర్యాటక రంగంలో చేపట్టనున్న పనులకి సంబంధించి ప్రతిపాదించిన పనులపై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని ఆదేశించారు. అదే నేపథ్యంలో గోదావరి నది పరివాహక ప్రాంతాలలో టెంపుల్, ఇకో, ఇతర అనుబంధ ప్రాంతాల్లో పర్యాటక ప్రదేశాల యొక్క వివరాలతో నివేదిక అందచేయాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రి గోదావరి ఘాట్ లు, కొవ్వూరు గోష్పాద క్షేత్రం, ఇతర ఘాట్ లు, సినిమా చెట్టు, నిడదవోలు కెనాల్, వాడపల్లి కెనాల్ రహదారి, కడియపులంక ప్రాంతంలో, గోదావరి ఐ ల్యాండ్, హోమ్ స్టే తదితర విషయాలు దృష్టిలో ఉంచుకొని నివేదిక అందచేయాలన్నారు. అదే విధంగా పురుషోత్తమ పట్నంలో ఏనుగుకొండ ప్రాంతంలోని 7 ఎకరాల ప్రాంతంలో ఇకో రిసార్ట్స్ కు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. రానున్న పుష్కరాలు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మండువా లోగిళ్ళు, పురాతన కాలం నాటి భవనాలు, పెంకుటి ఇళ్ళు హోమ్ స్టే కోసం గుర్తించి, వాటిని పర్యాటకులకు అందుబాటులో ఉండేలా తగిన సమగ్ర నివేదిక అంద చెయ్యాలని సూచించారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలలో బోటింగ్ విహారానికి అనుకూలమైన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, వారి కుటుంబ సభ్యులతో కలిసి కొంత సమయంలో ఇక్కడ గడిపేలా పర్యటక అభివృద్ధి పనులు చేపట్టడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలు కార్యరూపం అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎంసి అధికారులు ఎస్ ఈ ఎమ్ సిహెచ్ కోటేశ్వరరావు, ఈఈ మదర్సా ఆలీ, జిల్లా టూరిజం అధికారి పి వెంకటాచలం, ఎండోమెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 27 :**



భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకట శాస్త్రి, తదితర పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించిన ఈ కుంకుమ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాడ మాస జాతర మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఈ పూజా కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# చేబ్రోలు ఇందిరానగర్ కాలనీ అప్రోచ్ రోడ్డు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్

**ఉంగుటూరు పెన్ పవర్, జూన్ 27:**
ఉంగుటూరు మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఎస్సీ బాలికల వసతి గృహానికి వెళ్లే ప్రధాన కల్వర్టు స్లాబ్ అప్రోచ్ రోడ్డు ఇటీవల వర్షాల కారణంగా కోతకు గురైంది. దీంతో వసతి గృహానికి వెళ్లే విద్యార్థినులు, స్థానిక వాసులు తీవ్ర ఇబ్బందులు







ఎదుర్కొంటున్నారు.స్థానికుల ఫిర్యాదు నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ రాందే లక్ష్మి సునీత శుక్రవారం స్పందించి తక్షణమే సిమెంట్ కాంక్రీట్‌తో రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. స్లాబ్‌కు ఇరుపక్కల ద్విచక్ర వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేందుకు కాంక్రీట్‌తో చదును ఏర్పాటు చేయించారు.సమస్యకు వేగంగా స్పందించిన సర్పంచ్ లక్ష్మి సునీతకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అభినందనలు తెలిపారు.

## శ్రీ అభయ ఆంజనేయస్వామి 54 అడుగుల
# విగ్రహ పనులను ప్రారంభించిన కంబాల

### విగ్రహ ఏర్పాటుకు 10 లక్షలు రూపాయలు విరాళాన్ని ఇటీవలే ప్రకటించిన కంబాల
### మొదటి విడతగా లక్ష రూపాయలు విరాళం అందజేత



గోకవరం, పెన్ పవర్,జూన్ 27:
గోకవరం మండలం వీర్లంకపల్లి గ్రామంలో 54 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ఏర్పాటు పనులను విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. తొలిత ఆయనను ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. గతంలో ఆలయ నిర్మాణానికి కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. అలాగే అభయాంజనేయ స్వామి 54 అడుగుల విగ్రహ ఏర్పాటుకు ఇటీవలే 10 లక్షలు విరాళాన్ని ప్రకటించారు. దీనిలో భాగంగా లక్ష రూపాయలు విరాళం చెక్కును శుక్రవారం విగ్రహ తయారి శిల్పికి, కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులు అందరూ ఐక్యంగా ఉంటూ, ధర్మాన్ని, మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ధర్మ పరిరక్షణ కోసం మూడు నియోజకవర్గాల్లో ఆలయాలు అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, చింతల దేవి కన్నారావు, నాగ రమేష్, వీరాంజలి, పద్దరాజు, ప్రగడ ప్రభ, కాకర దుర్గరావు, నదూరి దుర్గరావు, వేగి సాంబ శివరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# చేదువాడలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



కాజులూరు, జూన్ 27, పెన్ పవర్
మండల పరిధిలోని చేదువాడ గ్రామం గవర్నమెంట్ స్కూల్‌లో విద్యార్థులకోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున మూడు జతల యూనిఫార్ములు, షూస్, బుక్స్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు . ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులలో ఉత్సాహం నెలకొని, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండలం క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి శేషరావు (బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్), గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంకే విష్ణు, వైస్ ప్రెసిడెంట్ చాపల వెంకటరమణ, కురుపూడి చంద్రరావు, టీడీపీ వైస్ ప్రెసిడెంట్ చుక్క జ్యోతి, పాలిక సుబ్రహ్మణ్యం, హెచ్ ఎం,ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం

### మంత్రి సుభాష్ 10వేలు ఆర్థిక సాయం అందజేత



కాజులూరు, జూన్ 27 - పెన్ పవర్
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విద్యార్థి ప్రతిభను ప్రోత్సహిస్తూ మరోసారి తన అభ్యున్నత సదుద్దేశాన్ని చాటుకున్నారు.కాజులూరు మండల పరిధిలోని శీల గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని ముమ్మిడి వెంకట మాధవికి మంత్రి సుభాష్ రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి చదువులో అగ్రస్థానం సాధిస్తూ వచ్చే మాధవి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండటాన్ని కూటమి నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి తక్షణమే స్పందించి సాయం అందించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ "మాధవి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో విద్యకు ఏ అవసరం వచ్చినా నాకు చెప్పండి, తప్పక సాయం అందిస్తాను" అని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, జాబ్ మేళాలు, నిరుద్యోగ నిర్మూలన చర్యలు చేపడుతూ యువత కోసం కృషి చేస్తున్న మంత్రి సుభాష్ సత్కారాలు అందుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల డాక్టర్ బాబు, మాజీ ఎంపిపి యాళ్ల కృష్ణారావు,అన్యం శ్రీరామ్,కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, దేగల సతీష్, శీల గోపయ్య, ఇతర కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జడ్పీ సర్వసభ్య సమావేశం జూలై 2న

కాకినాడ, జూన్ 27, పెన్ పవర్
ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జూలై 2వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో వి.వి.ఎస్. లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సర్వసభ్య సమావేశం జరగనుందని ఆయన వివరించారు.సభకు ప్రజా ప్రతినిధులు, అధికారులు విధిగా హాజరై ప్రాంతంలోని సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చలు జరపాలని సీఈవో కోరారు.

# స్కూల్ శానిటేషన్ వర్కర్ల
# నాలుగు నెలల వేతనాలు చెల్లించాలి

### జూలై 9 సమ్మెను జయప్రదం చేద్దాం.. సీఐటీయూ పిలుపు

చింతూరు, పెన్ పవర్, జూన్ 27:
ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చింతూరులో ఓ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులను ఆదుకుంటామన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి దారుణంగా ఉంది. ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లు అతి తక్కువ వేతనంతో సేవలు అందిస్తున్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల వేతనాలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. కుటుంబాలను పోషించలేని స్థితికి వారు చేరుకున్నారు, అని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాలు తక్షణమే చెల్లించకపోతే, చింతూరు సహా నాలుగు మండలాల శానిటేషన్ వర్కర్లను ఐక్యం చేసి ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో స్కూల్ శానిటేషన్ వర్కర్లకు న్యాయం




చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ఇప్పుడు వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అనే న్యాయసూత్రాన్ని అనుసరించాలి, అని స్పష్టం చేశారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరుగనున్న కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బీజేపీ మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో స్కూల్ శానిటేషన్ వర్కర్ యూనియన్ నాయకులు నక్క సురేష్, జయలక్ష్మి, రాధా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే విద్యుత్ కాంతులు

### సిబ్బంది నిర్లక్ష్యం.. పంచాయతీకి బారంగా విద్యుత్ బిల్లులు

అంబాజీపేట, పెన్ పవర్, జూన్, 27
పట్టగలే విద్యుత్ కాంతుల వెలుగులతో అంబాజీపేట, రావులపాలెం ప్రధాన రహదారి చెంతన పట్టించుకోని పంచాయతీ కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు.మాచవరం గ్రామం మేజర్ పంచాయతీ గ్రామ ప్రజలకు వారివారి వీధులలో వీధి దీపాలు వెలుగులు అందించాలి. పంచాయతీ పరిధిలోని వార్డులలో వీధి దీపాలు ఏర్పాటు చేసారు. వీటిని సాయంత్రం, ఉదయం పంచాయతీకి సంబందించిన వీధి దీపాలకు సంబందించిన విద్యుత్ మీటర్ల వద్ద ఉన్న స్విచ్ లను కాంట్రాక్టు సిబ్బంది సమయపాలనలో ఆన్, ఆఫ్ చేయాలి. పంచాయతీ సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడంతో ప్రదాన రహదారిలో రాత్రి, పగలు తేడా లేకుండా





విద్యుత్ దీపాలు వెదజల్లుతున్నాయి. రాత్రి, పగలు దీపాలు వెలగడంతో దీపాలు ఖాలీపోతున్నాయి. వీటి స్థానంలో కొత్తదీపాలు ఏర్పాటు చేయడం, విద్యుత్ బిల్లులు పెనుభారంగామారి ప్రజా ధనం వృధాగా మారుతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంచాయతీ పరిధిలోని వార్డులలో విద్యుత్ స్థంబాలపై ఉన్న వీధి దీపాలు వెలగడంలేదని పలుసార్లు ఫిర్యాదు చేసినా కాంట్రాక్టు సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో సైకిలిస్టులు, పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు. పంచాయతీ కి వచ్చే ఆధాయంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని అనేక ప్రాంతాల్లో రహదారులు మురుగునీరు వెళ్ళేందుకు మురుగు కాలవలు ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఆ దిశగా అధికారులు, నాయకులు చర్యలు చేపట్టడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# తూకాల్లో తేడా లేకుండా
# రేషన్ పంపిణీ చేయాలి

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 27
ప్రభుత్వ చౌక దుకాణాలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకుల్లో తూకాలు సక్రమంగా ఉండాలని కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ అన్నారు. అంబాజీపేట మండల సివిల్ సప్లై గోదాము ను శుక్రవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మండల సివిల్ సప్లై గోదాము ను నుండి పంపిణీ చేసే సరుకులలో తూకాలు సక్రమంగా ఉండాలన్నారు. అమలాపురం, అంబాజీపేట, అల్లవరం, అయినవిల్లి, ఉప్పలగుప్తం మండలాలకు ఈ మండల సివిల్ సప్లై గోదాము నుండి బియ్యం, పంచదార, ఆయిల్, కందిపప్పు సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే మధ్యాహ్న భోజన



పథకానికి సంబంధించి బియ్యం ను పంపిణీ చేస్తున్నామన్నారు. సింగిల్ కార్డు కలిగి ఉన్నవారికి ఇంటి వద్దకే ఆయా చౌక దుకాణాల ద్వారా బియ్యం ను పంపిణీ చేస్తున్నామన్నారు. గోదాము పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అంతకుముందు గోదాము లో ఉన్న సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. ఆర్డీవో వెంట ఇన్ చార్జి తాసిల్దార్ బి. చినబాబు, ఆర్ ఐ కె.ఏడుకొండలు,మండల సివిల్ సప్లై గోదాము ఇంచార్జ్ ఎస్ సత్యనారాయణ, వీఆర్వోలు రమేష్, జీవీ రమణ ఉన్నారు.

# పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
# జనసేన నాయకురాలు పాతర సీతామాలక్ష్మి

చింతూరు, పెన్ పవర్ జూన్ 27:



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొనిదెల పవన్ కళ్యాణ్, రాజానగరం నియోజకవర్గంలోని ఫారెస్ట్ అకాడమీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకురాలు పాతర సీతామాలక్ష్మి పవన్ కళ్యాణ్ ని పుష్పగుచ్ఛంతో స్వాగతించి, రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని ముఖ్య సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషిని అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. జనసేన పార్టీ శక్తివంతం కావాలంటే మండల స్థాయిలో కార్యకర్తలతో, కన్వీనర్లతో సమన్వయం పెంచుతూ, ప్రతి మండలంలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని పాతర సీతామాలక్ష్మి పేర్కొన్నారు. అధినేతతో తాను చేసిన చర్చలు ఎంతో ఉత్సాహవంతంగా సాగాయని, పార్టీ ఆదేశాలతో మరింత క్రియాశీలకంగా పనిచేస్తానని ఆమె అన్నారు.

## ఘనంగా జూలై 4న జేఎన్టీయూకె
# 11వ స్నాతకోత్సవం

కాకినాడ, జూన్ 27 పెన్ పవర్:
కాకినాడ జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూకె) 11వ స్నాతకోత్సవం జూలై 4వ తేదీ శుక్రవారం విశ్వవిద్యాలయ ఆవరణంలోని అల్యూమ్ని ఆడిటోరియం లో ఘనంగా జరగనుందని ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా 2023-2024 విద్యా సంవత్సరం లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేయనున్నారు.స్నాతకోత్సవం సందర్భంగా బీటెక్, బీ-ఫార్మసీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎం. ఫార్మసీ, బీబీఏ, ఫార్మా-డి, బీ ఆర్క్ కోర్సుల విద్యార్థులకు డిగ్రీలు అందజేస్తారని ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాధ్ తెలిపారు. ఈ వేడుకల్లో 99 మంది రీసెర్చ్ స్కాలర్స్ కు పిహెచ్డీ డిగ్రీలు, ప్రతిభావంతులైన 40 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులు అందజేయనున్నారు.స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ , కులపతి ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారు. అమెరికా బోస్టన్ గ్రూప్ చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం (సుబు కోట) ముఖ్య అతిథిగా విచ్చేస్తూ, గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా) ను స్వీకరించ నున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక అతిథిగా హాజరవుతారు.ఈ వేడుకలకు మాజీ ఉపకులపతులు, ఉన్నత విద్యా మండలి అధికారులు, జిల్లా అధికారులు, జేఎన్టీయూకె టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, పిహెచ్డీ గ్రహీతలు, గోల్డ్ మెడలిస్టులు, మీడియా ప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## అక్రమ కట్టడాల తొలగింపు
# నిలుపుదల సరికాదు

### కోర్టు ఉత్తర్వులు పాటించాలి.. ఆదివాసి సంక్షేమ పరిషత్





చింతూరు, పెన్ పవర్ జూన్ 27:
జిల్లాలోని నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో డీఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాల్లో కూడా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ అధికారులపై రాజకీయ ఒత్తిళ్ల కారణంగా కట్టడాల తొలగింపు నిలిపివేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. కొంతమంది అధికారులు అక్రమ కట్టడదారుల నుండి డబ్బులు వసూలు చేసి కూల్చకపోతున్నారని ఆరోపించారు. చింతూరు, రంపచోడవరం, పాడేరు డివిజన్లలో అక్రమ కట్టడాలు విస్తరించి ఉన్నాయని, వాటిని తొలగించకపోతే కోర్టు ధిక్కరణ కేసులు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, తీగల బాబురావు, చండా లోహిదాసులు, పీట ప్రసాదు, పరద సోమరాజు, సారాపు బుల్లి ధర, పరద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఎంట్రన్స్‌లో శ్రీ అరవింద డిగ్రీ కళాశాల జయకేతనం

ఉంగుటూరు పెన్ పవర్, జూన్ 27:
నారాయణపురంలోని శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 2025 పీజీ ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల ఖ్యాతిని మరింతగా పెంచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల సాధన ఫలితంగా ప్రావిన్స్, జాతీయస్థాయిల్లో మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు.
అత్యుత్తమంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు:శీతాల లిఖితారాణిఎమ్ఎస్సీ ఫిజిక్స్ విభాగంలో ఏపీ పీజీ ఎంట్రన్స్‌లో స్టేట్ 21వ ర్యాంకు ఎం. శ్రీనివాస్ - ఎమ్ఎస్సీ ఫిజిక్స్ విభాగంలో స్టేట్ 155వ ర్యాంకు, కుక్కల దేవి -ఎమ్ఎస్సీ జూవాలజీ విభాగంలో స్టేట్ 311వ ర్యాంకు ముత్యం చందు బాబు ఎమ్ఎస్సీ మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఏపీ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్ఎస్సీ మ్యాథమెటిక్స్ సీటు నిమ్ సెట్ ఎంట్రన్స్ టెస్ట్‌లో (ఎంసీఏ) ఆల్ ఇండియా 5676వ ర్యాంకు సాధించి ఎన్ఐటీలో సీటు విజేతలంతా తమ పట్టుదలతో మాత్రమే కాక, కళాశాల అధ్యాపకుల మార్గనిర్దేశంతో ఈ విజయాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కొండా రవి, వైస్ ప్రిన్సిపల్ శ్రీ డి. రెడ్డయ్య, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి. బాబురావు, ఫిజిక్స్ అధ్యాపకులు బీవీ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి జి. నిర్మల జ్యోతి తదితరులు విద్యార్థులను అభినందించారు.



### శ్రీ మందేశ్వర స్వామి ఆలయ అసిస్టెంట్ కమీషనర్‌గా

# డి.సురేష్ బాబు బాధ్యతలు

కొత్తపేట, పెన్ పవర్, జూన్26

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసయున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి దేవస్థానం నూతన అసిస్టెంట్ కమీషనర్ గా డి. సురేష్ బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు .ఆయన మాట్లాడుతూ మందపల్లి శనీశ్వర స్వామిచే స్థాపించిన శివలింగానికి స్వచ్ఛమైన నువ్వుల నూనెతో అభిషేకం చేస్తే భక్తులు సకల దోషాలు పోతాయని అన్నారు. వచ్చే అక్టోబర్ నెలలో మందపల్లి లో శని త్రయోదశి పర్వదినాలు ఉన్నాయని దోషాలు పోగొట్టుకునే భక్తులందరూ ఆ పర్వదినాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఆలయం మౌలిక వసతులపై పూర్తిగా దృష్టి పెడతానని, దేవస్థానంలో జరిగే భక్తులుదర్శనాలు,అభిషేకాల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని, రాబోయే రోజుల్లో దేవాలయానికి సంబంధించి భక్తుల సౌకర్యార్థం పత్యాకసదుపాయాలు కల్పించుటకు తీవ్రంగా క్రృషిచేస్తానని ,రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఆలయ కమిటీ,గ్రామ పెద్దలతో ఆలోచన చేసి ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా పుష్కరాల నిధులుతో




డార్మెటరీరూములు,విశ్రాంతి భవణాలు, అభిషేకమండపం,ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే సూచనలతో దేవస్థానం అభివృద్ధకి కృషి చేస్తానని అన్నారు. అలాగే కౌలు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని, దేవాదాయ ధర్మాదాయ శాఖ చెందినటువంటి మందపల్లి దేవస్థానముల హక్కుభుక్తములలో గల వ్యవసాయ భూములకు 2025- 26 నుండి 2027- 28 వరకు అనగా మూడు సంవత్సరముల కాల పరిమితికి కౌలు హక్కునకు టెండర్ కం బహిరంగ వేలం పాటలు జూన్ 27 ఉదయం 10 గంటల నుండి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట జరుగునని అసిస్టెంట్ కమిషనర్ డి సురేష్ బాబు ఒక ప్రకటనగా తెలియజేశారు.

### కాకినాడ ట్రాఫిక్ పోలీసుల

# అవగాహన సదస్సు

### డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలు,సైబర్ నేరాలపై విద్యార్థులకు పాఠం

### డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రతిజ్ఞ






కాకినాడ, జూన్ 27, పెన్ పవర్

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా సూరంపాలెం ఇంజినీరింగ్ కాలేజీలోని సుమారు 600 మంది ఎన్‌సీసీ విద్యార్థులు, ఆఫీసర్లు, సిబ్బందికి డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సూచనల మేరకు సాగింది.కాకినాడ ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ, నేటి విద్యార్థులు రేపటి భారత పౌరులుగా అభివృద్ధి చెందాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం అవసరమని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికారక ఫలితాలను విద్యార్థులకు వివరించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడైనా గమనిస్తే 1972 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలపై అవగాహనలో భాగంగా హెల్మెట్ తప్పనిసరి, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదు,మద్యం సేవించి వాహనం నడపకూడదు, సెల్ ఫోన్ డ్రైవింగ్ వద్దు వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రమాద సమయంలో వేగంగా సహాయం అందించడం ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు.సైబర్ నేరాలపై ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, జాబ్ స్కామ్‌లు, డిజిటల్ అరెస్టుల మోసాలు తదితర అంశాలపై విద్యార్థులను చైతన్యం చేశారు. సమస్యలు ఎదురైతే 112, 1930, 1972 నంబర్లకు కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ స్టూడెంట్స్, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

### కాకినాడలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై

# కఠిన చర్యలు

### 21 మందిపై కేసులు, జైలు శిక్షలు, భారీ జరిమానాలు

కాకినాడ, జూన్ 27, పెన్ పవర్

కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ సీరియస్ చర్యలు తీసుకుంటోంది. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, కాకినాడ ఎస్ డి పి ఓ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో శుక్రవారం ట్రాఫిక్ 1, 2 పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ తనిఖీల్లో మొత్తం 21 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ట్రాఫిక్ 1పిఎస్ పరిధిలో 10 కేసులు,ట్రాఫిక్ 2 పి ఎస్ పరిధిలో 11 కేసులు.ఈ కేసులను 3వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.శ్రీదేవి విచారించారు.7 మంది వాహనదారులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.14 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.1,40,000 జరిమానా విధించారు.కాకినాడ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నేరాలకు కఠినంగా వ్యవహరిస్తా మని, ప్రజలు చట్టాలను గౌరవించి రోడ్డు భద్రతకు తోడ్పాటు అందించా లని సూచి స్తున్నారు.

### విద్యా హక్కును హరించవద్దు

# ప్రత్తిపాడు ప్రైవేట్ పాఠశాలలపై ఎస్ ఎఫ్ ఐ ఆగ్రహం

ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 27 :

విద్యా హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యమే కాకుండా, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్న ప్రైవేట్ పాఠశాలల తీరుపై స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు మండలంలోని అనేక ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు 25 శాతం కోటా కింద దరఖాస్తులను స్వీకరించడంలో నిబంధనలు పాటించకుండా, ఆధారాలున్నప్పటికీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. అర్హులైన అభ్యర్థులకు అడ్మిషన్ నిరాకరించడం



విద్యారంగంలో భవిష్యత్తును చీకటి బాట పట్టించే చర్యగా పేర్కొన్నారు.
"ప్రభుత్వం 2009లో చట్టాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి, ప్రతి ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాల తమ పరిధిలోని బలహీన వర్గాల విద్యార్థులకు కనీసం 25 శాతం సీట్లు కేటాయించాలని పేర్కొంటూ, ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షుడు కీర్తి మణికంఠ, కార్యదర్శి చావకుల నరసింహమూర్తి, నాయకుడు పగడాల సత్యం కలిసి మండల విద్యా అధికారికి వినతిపత్రం అందజేశారు. అనేక పాఠశాలలు నిర్దేశిత ప్రక్రియ ప్రకారం దరఖాస్తులను స్వీకరించకుండానే, "సీట్లు లేవు", "అర్హత లేదు", "మా పాఠశాలకు వర్తించదు" వంటి సమాధానంతో బదులిస్తున్నాయి. దీనివల్ల ఆర్థికంగా వెనుకబడిన అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ పథకాల నుంచి నిష్కృశించి, ప్రైవేట్ విద్యా సంస్థల వంచనకు గురవుతున్నారు.

# యనమలతో మంత్రి సుభాష్ మర్యాదపూర్వక భేటీ

### మంత్రి సుభాష్ సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసలు

కాకినాడ/తుని, పెన్ పవర్,జూన్ 27:

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడును మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ జిల్లా తునిలో యనమల స్వగృహంలో శుక్రవారం ఈ భేటీ జరిగింది. తునిలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి సుభాష్ పార్టీ సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు ఇంటికి వెళ్లి కలిశారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా,



రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ వేత్తగా యనమల రామకృష్ణుడు కు గుర్తింపు ఉన్న విషయం విధితమే. ఈ సందర్భంగా యనమల మంత్రి సుభాష్ ను సాదరంగా ఆహ్వానించి కుశల ప్రశ్నలడిగి పలు అంశాలపై ముచ్చటించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంలో ఆనందం వ్యక్తం చేస్తూనే పార్టీ కార్యాచరణ, అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ఇరువురు కొంతసేపు చర్చించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ చేస్తున్న అభివృద్ధిని, సామాజిక సేవా కార్యక్రమాలను యనమల ప్రశంసించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు ఉన్నారు.

# జనసేన కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వం ఒక వరం

### జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 27:

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఒక వరం వంటిదని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం పలువురు జనసేన క్రియాశీలక సభ్యత్వం కలిగిన కుటుంబాలకు జనసేన ఇంచార్జ్ రమేష్ చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల జగ్గంపేట



నియోజకవర్గం గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన జన సైనికుడు మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ.5లక్షల చెక్కును, కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన జన సైనికుడు పోలిశెట్టి నాగు ఇటీవల ప్రమాదానికి గురైన కారణంగా రూ.50వేల చెక్కును, జగ్గంపేట మండలం రాజపుడి గ్రామంలో జన సైనికుడు అప్పారావుకు రూ.40వేల చెక్కును అందించారు. జనసేన సభ్యత్వం తీసుకోవడం వల్ల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని పవన్ కళ్యాణ్ జనసేన కార్యకర్తల కోసం ఆలోచించే విధానం చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, సత్తి సోమరాజు, ఉప్పలపాడు వెంకన్నబాబు, రాజనాల శ్రీను, సీదిరి శివదుర్గ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ ప్రజాదర్బార్ -సమస్యలకు

# తక్షణ పరిష్కారాలు





కాకినాడ, పెన్ పవర్ ప్రతినిధి,జూన్ 27 :

కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కార మార్గాలు చూపడానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శుక్రవారం 11వ ప్రజాదర్బార్‌ను తన కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరై తమ వినతులు,సమస్యలు ఎంపీ కి తెలియజేశారు.ఈ సందర్భంగా సానా సతీష్ బాబు స్వయంగా అర్జీలు స్వీకరించి, వాటిపై పరిశీలన చేపట్టారు. మొత్తం 27 అర్జీలు అందగా, వాటిలో 5 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సమస్యల పరిష్కారంలో పూర్తిగా పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసి సాధ్యమైనవి ప్రభుత్వ ద్వారా, మిగతావి తన ఫౌండేషన్ ద్వారా పరిష్కరిస్తున్నామని ఎంపీ తెలిపారు.గత వారం ప్రజాదర్బార్‌లో ఒక రోగి కోసం అడిగిన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను ఈ వారం తన ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అలాగే తుని, బుద్దవరం గ్రామ రైతుల కోసం బ్రిడ్జ్ నిర్మాణానికి తన ఎంపీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని), మాజీ జడ్పీ ప్రతిపక్ష నేత తోట నవీన్, కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, డిఆర్ యు సీసీ మెంబర్ ముత్యాల అనిల్, అడ్వకేట్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నరకయాత్ర రహదారి... ఇంకా అంతే!





రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 27

రాజవొమ్మంగి-ఏలేశ్వరం మార్గంలోని ఆర్ఎంబీ రహదారి పరిస్థితిపై నిన్న పెన్ పవర్ పత్రికలో వచ్చిన కథనం ప్రజల్లో చర్చకు దారితీసింది. గుంతలు, మట్టిసెల్లు, నీటి గుంపులతో రహదారి అంతా ప్రయాణయోగ్యంగా లేకపోవడాన్ని పలు వాహనదారులు "ఇది రహదారి కాదు - నరకయాత్ర"గా అభివర్ణిస్తున్నారు.ప్రస్తుతం ఈ మార్గం మీద భారీ వాహనాల రాకపోకలతో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వర్షం పడితే రోడ్డు చెరువుగా మారుతోందని, పొడిలో దుమ్ము ముప్పుగా మారుతోందని వాహనదారులు వాపోతున్నారు."ఒక్కరోజైనా అధికారులు ఈ మార్గం మీద ప్రయాణిస్తే మా బాధ అర్థమవుతుంది" అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. రోడ్డు వేయడం వెంటనే సాధ్యం కాకపోయినా, తాత్కాలిక మరమ్మతులు అయినా చేయించాలని కోరుతున్నారు.

### విద్యారంగానికి గుర్తింపు తీసుకొచ్చిన

# అప్పారావు మాస్టారు

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 27

విద్యార్థులను ఆకట్టుకునే విధంగా విద్యారంగంలో నూతన వరవడితో గుర్తింపు తెచ్చుకున్న అప్పారావు మాస్టారు అందరికీ ఆదర్శ నీయుడని ఎం.ఈ.ఓ,మోకా ప్రకాష్ అన్నారు.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ 2025అవార్డు స్వీకరించిన తొండవరం హైస్కూల్ పూర్వపు ఆంగ్ల



ఉపాధ్యాయుడు ఆదుర్తి వెంకట అప్పారావును అంబాజీపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఎం.ఈ.ఓ, మోకా ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ, మాట్లాడుతూ పాఠశాలలో జాతీయ నాయకుల,శాస్త్ర వేత్తల,గొప్ప క్రీడాకారుల అభిమాన సంఘాలు ఏర్పాటు చేసి విద్యార్థుల లో దేశభక్తిని పెంపొందింప చేసారని, పేర్కొన్నారు. ముఖ్యంగా సుమారు 80 వేల కర పత్రాలను జాతీయ నాయకులు,శాస్త్ర వేత్తలు, క్రీడాకారులు లపై ముద్రించి విద్యార్థులకు,ఇతరులకు పంచిపెట్టి విద్యారంగానికి గుర్తింపు తీసుకువచ్చారని ప్రశంసించారు.అనంతరం అప్పరావును దుశాలువా తో ఘనంగా ఎం.ఈ.ఓ ప్రకాష్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి లు నెల్లి వెంకటేష్, పి. గోవిందరాజు, తానేటి నాగరాజు, ఎం ఆర్ సి అసిస్టెంట్ శ్రీను, కంప్యూటర్ ఆపరేటర్ దేవి, పార్ట్ టైం ఇనస్ట్రక్టర్స్ పెయ్యిల రాజేశ్వరి, గొల్లాది రాంబాబు, యం.సూరిబాబు, ఎ.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో శిధిలావస్థకు చేరిన బ్రిడ్జి

### పరిశీలించిన ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు



ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 27:

ఏలూరు కాలువపై నారాయణపురం వద్ద ఉన్న ఆర్అండ్‌బి వంతెన శిధిలావస్థకు చేరడంతో మూసివేసారు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ఈ వంతెనను తాత్కాలికంగా మూసివేసి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టే దిశగా శుక్రవారం ఆర్అండ్‌బి మరియు రెవెన్యూ శాఖల అధికారులు వంతెనను పరిశీలించారు.ఈ వంతెన జాతీయ రహదారిని కలుపుతూ పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎలూరు, కోనసీమ జిల్లాలకు ముఖద్వారంగా మారిన ముఖ్యమైన మార్గంగా ఉంది. పూర్తిగా కొత్త వంతెన నిర్మాణానికి రూ. 8.50 కోట్లు పైగా వ్యయం అవుతుందని అంచనా వేయడంతో, తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం వంతెనపై ఉన్న తారు (డెక్) లేయర్‌ను పూర్తిగా తొలగించి, దాని స్థానంలో ఐరన్ గెడ్డెర్లు మరియు మందపాటి ఇనుప షీట్లను అమర్చి బెయిలీ వంతెన తరహాలో సురక్షిత మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. త్వరలోనే మరమ్మతులు ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 27:

జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్ బదిలీపై వచ్చి బాధ్యత స్వీకరించారు. అనంతరం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసేవాడినని బదిలీపై జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా రావడం జరిగిందని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో రైతులకు సకాలంలో వ్యవసాయ శాఖ నుంచి వచ్చే అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) గండేపల్లి, జగ్గంపేట మండల వ్యవసాయ శాఖ అధికారులు రెడ్ల శ్రీరామ్, నరసింహం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పశువుల దాన పంపిణీ

అమలాపురంపెన్ పవర్ జూన్ 27

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా పశువుల దాన ను పశువుల గల రైతులకు వీరవల్లిపాలెం సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా




రైతుల ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, పశుసంపదను పెంపొందించడానికి ఎన్నో మంచి కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపట్టినదని, వర్షాకాలంలో పశువులకు పోషక విలువలతో కూడిన దానను సబ్సిడీపై సరఫరా చేసినదని, దీనివలన పశువులు మంచి బలిష్టంగా తయారై రైతులకు పాలు వృద్ధి పెరుగుతుందని, దీనివలన పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది, రైతుకు ఆర్థికపరంగా ఎంతో ఉపయోగం గా ఉండడానికి ప్రభుత్వం సహాయకరిగా ఉంటుందని, డ్వాక్రా వివిధ కార్పొరేషన్ ద్వారా పాడి పశువులను ప్రభుత్వం రైతులకు రుణముల ద్వారా సరఫరా చేయుచున్నదని, ప్రభుత్వం చేయు కార్యక్రమాలను రైతులు అధికారులు అడిగి తెలుసుకుని లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్ని ఉపయోగించుకోవాలని సర్పంచ్ బుచ్చిరాజు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అడపా వెంకట నాగభూషణం, మండల పశు సంవర్ధనాధికారి ఎన్. రేవంత్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు, దాంశెట్టి చిట్టిబాబు, ముద్రగడ సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి కే. బులి వీరన్న, పశుసంవర్ధక సిబ్బంది రవీంద్ర, సచివాలయం ఆర్టికల్చర్ అధికారి బి. మణికంత, రైతులు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం మెరైన్ ఫిషరీస్ యాక్ట్ సవరణలపై సమీక్ష




కాకినాడ, జూన్ 27 పెన్ పవర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సముద్ర మత్స్యకారుల భద్రత, మత్స్య సంపద పరిరక్షణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషరీస్ రెగ్యులేషన్ యాక్ట్, 1994 లో సవరణలు చేయవలసిన అంశాలపై శుక్రవారం కాకినాడలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం రాష్ట్ర మత్స్య సాంకేతిక పరిజ్ఞాన సంస్థ (షిఫ్ట్) లో ప్రిన్సిపల్ డా. ఎస్. అంజలి అధ్యక్షతన నిర్వహించ బడింది.సమీక్షలో డా. ముక్త ( సీఎం ఎఫ్ ఆర్ ఐ ), డా. శ్రీధర్ ( సీఐఎఫ్టి ), శ్రీ ప్రసాద్ ( ఎఫ్ ఎస్ ఐ), హనుమంత రావు (నెట్ ఫిష్), ప్రభంజన్ కుమార్ రెడ్డి (ఏపీ ఫిషరీస్ యూనివర్సిటీ) తో పాటు పలు జిల్లాల మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.డా. అంజలి సమావేశం ప్రారంభిస్తూ యాక్టు ప్రధాన అంశాలను వివరించి, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా యాక్టులో అవసరమైన సవరణలపై సూచనలు ఇవ్వాలని అధికారులను, శాస్త్రవేత్తలను కోరారు.సమీక్షలో చర్చించిన ముఖ్యాంశాలు:సాంప్రదాయ మత్స్యకారులకు రిజర్వ్ చేయవలసిన సముద్ర జలాల విస్తీర్ణం.మత్స్యకారుల బోట్లు పొడవు, ఇంజిన్ శక్తి ఆధారంగా రిజిస్ట్రేషన్ విధానం.చేపల రకాలకు తగ్గ వలలు, మినిమమ్ లీగల్ సైజ్ ప్రకారం వలల తయారీ, వినియోగం.ట్రాల్ వలల్లో టర్టిల్ ఎక్స్‌క్లూడర్ డివైస్ (టెడ్) వాడకం తప్పనిసరి చేయడం.మత్స్య సంపద సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ విధానాల అమలు జరుగుతుందని వివరించారు.బంగాళాఖాతంలోని తీర రాష్ట్రాలన్నింటికీ సమానమైన రెగ్యులేషన్ యాక్ట్ అవసరం.యాక్ట్ అమలులో ఉన్న సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు. సమావేశం చివరలో అందిన సూచనలను సాంకేతిక నివేదిక రూపంలో రాష్ట్ర మత్స్యశాఖకు అందజేస్తామని ప్రిన్సిపల్ డా. అంజలి తెలిపారు.

### మాదకద్రవ్యాలు నిర్మూలనపై

# అవగాహన ర్యాలీ..

అడ్డతీగల ,పెన్ పవర్, జూన్ 27

అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు నిర్మూల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మరియు ఎన్ జి ఓ లు మాదకద్రవ్యాలపై ఎప్పటికప్పుడు స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, అవగాహన కల్పిస్తున్నారని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పండ. సతీష్ అన్నారు.హాస్పిటల్ కౌన్సిలర్ నారే.వాసు మాట్లాడుతూ ఎవరైతే




మాదక ద్రవ్యాలకు అనగా ఆల్కహాల్ ,గంజాయి,ఆకునమలడం, గుట్కా, ఒక్క ,మత్తు ఇంజక్షన్లు తీసుకోవడం వంటి దుర్వేశనాలకు బానిసైన వ్యక్తులకు హయ్యర్ సెంటర్ నిపుణులతో మాట్లాడి కౌన్సిలింగ్ రిఫర్ చేస్తామని అన్నారు.అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కొంతమేరకు రోగి పరిస్థితిని బట్టి, కౌన్సిలింగ్ ఇవ్వడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ఆధారంగా పోలీస్ యంత్రాంగం చాలావరకు గిరిజన ప్రాంతాలలో గంజాయి నిర్మూలన కార్యక్రమం చేపట్టారు అని కౌన్సిలర్ వాసు అన్నారు.ఎవరైనా గంజాయి పండించిన అమ్మిన మన బాధ్యతగా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని వాసు అన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు అవగాహన కల్పించారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష ,ప్రసన్న దేవి,అడ్మినిస్ట్రేటివ్ ఊహ,ఆరోగ్య శ్రీ సునీత,దేవుడు,హెడ్ నర్స్ నాగమణి, అమ్మాజీ సిబ్బంది నీలిమ, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ బాటలో గ్రామ సర్వేయర్లు..

### సీనియార్టీ లేకుండా ప్రమోషన్ల జాప్యం...

### విజయవాడలో రేలే దీక్షకు సంఘీభావం..



దేవీపట్నం,పెన్ పవర్,జూన్27:

ఆరేళ్లుగా సీనియార్టీ జాబితాలు సిద్ధం చేయకుండా,టెక్నికల్ పే స్కేల్‌ను అమలు చేయకుండా,పారదర్శక బదిలీలకు తావు లేకుండా సర్వీసు న్యాయం లేకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిపై గ్రామ సర్వేయర్లు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగ భద్రత,ప్రమోషన్ల కోసం ఇప్పటివరకు చేసిన విజ్ఞప్తులకు స్పందనలేదని,దాంతో తాము ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ సంఘం పిలుపుమేరకు జూన్ 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు విజయవాడలో జరుగుతున్న రేలే దీక్షకు మద్దతుగా అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండల గ్రామ సర్వేయర్లు సంఘీభావం ప్రకటించారు.దీక్షలో భాగంగా దేవీపట్నం తహసిల్దార్ కే.సత్యనారాయణ కు వినతిపత్రం సమర్పించి,తమ డిమాండ్లపై తక్షణమే స్పందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ భద్రత,సర్వీసు న్యాయం,ప్రమోషన్ హక్కుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఇలా కొనసాగితే మరింత ఉధృతమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుంది అని వారు హెచ్చరించారు.

### శ్రీనిధి రుణాల అధ్యయనం కోసం

# బీహార్ అధికారుల బృందం

### డ్వాక్రా మహిళలతో సమీక్ష



ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 27:

శ్రీనిధి రుణాల సద్వినియోగం, మహిళా సాధికారతపై విజయవంతంగా కొనసాగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి బీహార్ రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు మండలంలోని బాదంపూడిని సందర్శించింది.డ్వాక్రా మహిళలు శ్రీనిధి ద్వారా పొందిన రుణాలను ఎలా వినియోగిస్తున్నారన్న అంశంపై బృందం అధ్యయనం నిర్వహించింది. పూతరేకులు తయారీ, స్వీట్ స్టాల్ నిర్వహణ వంటి ఆత్మనిర్భర ఆర్థిక కార్యకలాపాలను బృందం పరిశీలించింది. మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉంగుటూరు మండల ఏపీఎం ప్రభావతి మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రంలో కూడా ఈ విజయవంతమైన మోడల్‌ను అమలు చేయాలని రూరల్ లవ్లీ ప్రమోషన్ సొసైటీ అధికారులు ఆకాంక్షించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ సంజయ్ మిశ్రా, డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్లు ఆచార్య మమ్మట్, వసీం అన్సారి, జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణం నాయుడు, బాదంపూడి డ్వాక్రా సభ్యులు, గ్రామ సర్పంచ్ పద్మకుమారి పాల్గొన్నారు.డ్వాక్రా రుణాలు జీవితాలను ఎలా మార్చగలవో ప్రత్యక్షంగా చూసిన బీహార్ బృందం, స్థానిక మహిళల ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసించింది.

# ఎమ్మెల్యే చొరవతో గుంతలు పూడ్చివేత...

అడ్డతీగల,పెన్ పవర్ ,జూన్ 27

మండల కేంద్రమైన అడ్డతీగల సీతపల్లి జంక్షన్ నుండి వేటమామిడి వెళ్లే రోడ్డు లో ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలకు రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి .ఈ గుంతలు నీటితో నిండిపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు, అంతేకాకుండా వై. రామవరం ,రంప చోడవరం వెళ్లే ప్రధాన రహదారి కావడం విశేషం. స్థానిక టిడిపి నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్లకు విషయాన్ని తెలియపరిచిన వెంటనే స్పందించి, రోడ్డు మరమ్మతు చేయించాలని స్థానిక నాయకులు బీర. బాలయోగి, బీర.వెంకటలక్ష్మి, చిట్టోజి.బాపనమ్మ,వర్మ, శంకర్, రామకృష్ణ ,ప్రసాద్ తదితరులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో మరమ్మత్తులు నిర్వహించారు. దీనిపై స్థానికులు తమ ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే మిరియాల. శిరీష దేవి భాస్కర్లకు కృతజ్ఞతలు తెలిపారు.





# ఏఐఎఫ్టీయూ ఉమ్మడి గోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 27:**
జూలై 22వ తేదీన పిఠాపురంలో జరిగే అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ జగ్గంపేట మండలం రంగవల్లి నగర్ లో శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల విషయంలో అవలంబిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలో దిశా దశ మార్చేది కార్మికులు అని అలాంటి కార్మికుల విషయంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా జిల్లాలో అనేక రొయ్యల ఫ్యాక్టరీలు ఉన్నాయని వాటిలో కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. అలాగె కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా వ్యతిరేకించడాన్ని ఆయన విమర్శించారు. ఫ్యాక్టరీల్లో ఏమైనా యాక్సిడెంట్లు జరిగితే దానిని పరిశీలించి నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు చొరవ చూపకుండా మాముళ్ల మత్తులో మునిగిపోయారని ఆరోపించారు. కార్మిక చట్టాల కోసం కార్మిక హక్కుల కోసం పిఠాపురం సూర్య రాజా విద్యానంద గ్రంథాలయ ప్రాంగణంలో జరిగే ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా శాఖ రాష్ట్ర శాఖ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, మంగమ్మ, పిడిఎస్ యు విజృంభన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, రైతు కూలి సంఘం నాయకులు డి.సురేష్, డాన్ శ్రీను, రవణ, శ్రావణి శ్రీను, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకన్న స్వామి మొక్కుబడి కళ్యాణం..



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 27,**
అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మొక్కుబడి కళ్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మేడిది సూర్య ప్రకాశరావు కుమార్తె మోపూరి శ్రీనివాస్- ఉమామహేశ్వరి దంపతులచే ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహా చార్యుల బ్రహ్మత్వంలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. బాజా భజంత్రీలు,మంగళ వాయిద్యాలు నడుమ స్వామి దేవేరుల ఉత్సవమూర్తులతో ఆలయం చుట్టూ ప్రదర్శన చేశారు. స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. స్వామి వారి మొక్కుబడి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న మహిళా భక్తులకు తాంబూలాలు అందజేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు మాట్లాడుతూ స్వామివారి మొక్కుబడి కళ్యాణాన్ని నిర్వహించుకునే శ్రీవారి భక్తులు ముందుగా ఆలయ కమిటీ, ఆలయ అర్చకులను సంప్రదించాలన్నారు. శ్రీవారి కల్యాణ మహోత్సవంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మేడిది శ్రీనివాసరావు తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, శ్రీవారి భక్తుల పాల్గొన్నారు.

## మల్లిశాల ఫిషర్ మెన్ సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇంజరపు రాజు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 27:**
జగ్గంపేట మండలం మల్లిసాల ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ ఎన్నికల్లో గ్రామానికి చెందిన ఇంజరపు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా లింకల భీమరాజును బోర్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను సొసైటీ చైర్మన్ రాజు, సెక్రటరీ భీమరాజు సంఘ సభ్యులు కలిశారు. అనంతరం వారందరినీ శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పల్లికొండ భద్రం, ఇంజరపు దుర్గ బాబు, బస్వా చినబాబు, వేముల కొండ జోగారావు, గాలింకల నకులుడు, కొండేపూడి వెంకటరమణ శ్రీనివాసరావు, బండారు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట జామియామసీదు కమిటీ ఆధ్వర్యంలో
## ఏఎంసి డైరెక్టర్ షేక్ వల్లికి ఘనసత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 27:**
స్థానిక కాకినాడ రోడ్ లోని జగ్గంపేట జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లికి ఘన సత్కారం చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ మాజీ చైర్మన్ గఫూర్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఆరిఫ్, చిన్న కాజా, పెద్ద కాజా, ఎండి భాష, షేక్ సలీం, సయ్యద్ బాజీ, ఎస్.కె రెహమాన్, మసీదు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వీదివీదిలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ
### ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై అవగాహన

**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 27**
బిళ్ళకుర్రు గ్రామ పంచాయతీలో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.వి.వి.శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పారిశుద్ధ్యం కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం పారిశుద్ధ్యం పై ఐవి ఆర్ ఎస్ కాల్స్ ప్రాధాన్యత గురించి తడిచెత్త పొడిచెత్త సేకరణకు సందించి స్థానిక మహిళలకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా పంచాయతీ శివారు గ్రామాల్లో వీదివీదిలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు డోర్ టూ డోర్ చెత్త సేకరించి దగ్గర లోని డంపింగ్ యార్డుకు తరలించారు.గ్రామపరిశుభ్రత కోసం ప్రజలు సహకరించాలని అధికారులు స్థానిక ప్రజలును కోరారు.



## మనసున్న మహారాజు మా జమల్ఖాన్
### ఆదివాసి ఇంటి నిర్మాణానికి జెకె సిటీ ట్రస్ట్ సహాయం

**చింతూరు, పెన్ పవర్, జూన్ 27:**
చింతూరు మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న ఆదివాసి కుటుంబానికి జెకె సిటీ ట్రస్ట్ ఆదారం అందించింది. ఆ కుటుంబానికి చెందిన జారి రాజు ఆర్థికంగా బలహీనంగా ఉన్న నేపథ్యంలో, తన స్వంత ఇంటి నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జమాల్ ఖాన్




ఆయనకు 10 సిమెంట్ రేకులు, 10 ఇనుప పైపులను అందజేశారు.ఇంటి నిర్మాణంలో ఈ సహాయం ఎంతో ఉపయుక్తమవుతుందని జారి రాజు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జారి బుజ్జమ్మ, మడివి రమణ, అనీగి చంద్రయ్య, ట్రస్ట్ సభ్యుడు సూర్య రాఘవయ్య, జెకె సిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకొని సేవా కార్యక్రమాల్లో భాగంగా జెకె సిటీ ట్రస్ట్ తరఫున ఇలాంటి సహాయాలు కొనసాగుతాయని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## ఉపాధి హామీ సిబ్బందితో అత్యవసర సమావేశం



**వై రామవరం, పెన్ పవర్, జూన్ 27:**
మండలంలో ఉపాధి హామీ సిబ్బందితో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని లోయర్ పార్టు లో ఉన్న ఉపాధి హామీ సిబ్బంది సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వెజ్ షేకర్స్ టార్గెట్, ఫారం ఫాండ్స్, హార్టికల్చర్ రైతులను గుర్తించడం, కొత్త పనులు గుర్తించడం, కంపోర్ట్ బిట్స్ పూర్తి చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం
### -వనవాసి కళ్యాణ ఆశ్రమం విశాఖపట్నం





**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.27**
మండలంలోని రాజుపేట కాలనీ గ్రామంలో శుక్రవారం వనవాసి కళ్యాణ ఆశ్రమం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరుగంటల వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.వనవాసి కళ్యాణ ఆశ్రమం ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్ని విధాలగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.క్యాన్సర్,కిడ్నీ,గుండె వ్యాధులకు, లివర్ టీవీ మొదలగు పెద్ద పెద్ద వ్యాధులకు,ఉచితంగా ఆపరేషన్లు,విశాఖపట్నం వారి కార్పొరేట్ వైద్యశాల వనవాసి కళ్యాణం ఆశ్రమం వైద్యశాలలో 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఆపరేషన్లకు అయ్యే నగదు ఖర్చు మా సంస్థ భరిస్తుందని,ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం వనవాసి కళ్యాణ ఆశ్రమం మండల కోఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్, మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజలందరూ ఆరోగ్యం తో ఉండాలని,మా కోరిక మా ఆ కాంక్ష అంటూ తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు బ్యాంక్ ఎకౌంటు తప్పనిసరిగా క్యాంపునకు వచ్చేటప్పుడు తీసుకు రావాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు వనవాసి కళ్యాణ ఆశ్రమం విశాఖపట్నం వారు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు బకాయిలు, ఉపాధి హామీ చెల్లింపులపై వినతిపత్రం తో కలెక్టర్‌ను కలిసిన సిపిఎం నాయకులు

**చింతూరు, పెన్ పవర్,జూన్ 27:**
జిల్లా కలెక్టర్ ని సిపిఎం పార్టీ నాయకులు కలిసి పలువురు సమస్యలను వినిపించారు. ప్రధానంగా ఈ ప్రాంతంలోని నాలుగు మండలాల్లో రెండవ పంటగా భావించే తునికాకు సేకరణకు సంబంధించి ఇప్పటికీ రైతులకు చెల్లింపులు జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సేకరించిన తునికాకు డబ్బులు ఇంకా ఇవ్వకపోవడమే కాదు, పెండింగ్‌లో ఉన్న బోనస్‌లను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపాధి హామీ కింద పని చేసిన కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను కూడా త్వరితగతిన విడుదల చేయాలని కోరారు. అలాగే జూలై,



ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తుపాన్లు, వరదలు సంభవించే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకొని వరద ప్రభావితుల పునరావాస ఏర్పాట్లు ముందు గానే చేపట్టి, నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టాల న్నారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఎం నాయకులు పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, మొట్టం రాజయ్య, పొడియం జానీ, పంద్రమ్ దుర్గారావు, తదితరులతో పాటు స్టాపర్ పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరువుల తలపిస్తున్న ఏపీఎస్

# ఆర్టీసీ బస్ స్టాండ్ ప్రాంగణం

### - బురదలో కూరుకు పోతున్న ఆర్టీసీ బస్సులు



**కూనవరం,పెన్ పవర్,జూన్ 27.**
మండల కేంద్రమైన కూనవరంలో ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణం చిన్న వర్షానికి చెరువుల తలపిస్తోంది.మండల కేంద్రానికి వివిధ ప్రాంతాల నుండి 25 సర్వీసులతో ఆర్టీసీ ప్రయాణికులను ప్రతినిత్యం వారి వారి గమ్యాలకు చేరుస్తుంది.బస్ సర్వీస్ సమయంలో కాంప్లెక్స్ ప్రయాణికులతో కలకలాడుతుంది.బస్టాండ్ ఆవరణం అంతా గోతులు ఉన్నందున చిన్న వర్షానికి వర్షపు నీరుతో చెరువుల తలపిస్తుంది.కాంప్లెక్స్ ప్రాంగణంలో బస్సు దిగబడి కదలక పోవడంతో స్థానికులు ట్రాక్టర్ సాయంతో బయటకు తీసిన సందర్భాలు ఉన్నాయి. మహిళా ప్రయాణికులు బస్ స్టాండ్ ప్రాంగణంలోకి రావాలంటే ఇబ్బందిగా గురవుతున్నారు.ఎంతోమంది ఆర్టీసీ ప్రయాణికులకు ఆశ్రయాన్ని ఇస్తున్న కూనవరం బస్టాండ్ ప్రాంగణాన్ని సిమెంట్ రహదారి నిర్మించాలని ప్రయాణికులు,స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# నిత్యన్నదానానికి కూరగాయల వితరణ




**సీతానగరం, పెన్ పవర్, జూన్ 27:**
తూర్పుగోదావరి జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడు శనివారం వెంకన్నగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అన్నదాన కార్యక్రమం ఘనంగానిర్వహించబడుతోంది అని . ఈ పవిత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సీతానగరం మండలంలోని ప్రజలు తమ సహాయసహకారంతో సమిష్టిగా మూడు టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకపల్లి సూరిబాబు, సిపిఐ (ఎం ఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు, కోసూరి త్రిమూర్తుల రాజు, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోశయ్య, పోల్నాటి నరసింహమూర్తి, స్. చక్రం, రెడ్డి, వీరాస్వామి హాజరై, స్వయంగా పాల్గొని ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, భక్తుల సమైక్యతా ఉంటాయని హాజరైన గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. వెంకన్న స్వామికి అంకితమైన ఈ కూరగాయల విరాళం భక్తుల భక్తిశ్రద్ధకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు.

## ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థి కోనాల పృథ్వి

# ట్రిపుల్ ఐటీ కి ఎంపిక



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 27:**
స్థానిక ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థి కోణాల పృథ్వి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ తులసి లక్ష్మి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యున్నత ప్రతిభ కనిపించిన కోనాల వెంకట పృథ్వి నాయుడు ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రిపుల్ ఐటి ఆర్ కె వ్యాలీ కడప లో ఉన్న కళాశాలకు నాయుడు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయుల యొక్క కృషి ఎంతో ఉందన్నారు. తమ విద్యార్థి ఎంత పట్టుదలతో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించడంతో ట్రిపుల్ఐటీ కళాశాలలో ప్రవేశ లభించింది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయుడును అభినందించారు.

# వెలుగు ఉద్యోగి భార్యకు ఆర్థిక సహాయం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 27**
మే నెలలో గుంటూరు లో జరిగిన అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి డ్వాక్రామహిళలతో వెళ్లి తిరిగివస్తుండగా ఏలూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెలుగు ఉద్యోగి కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగరాజు దుర్మరణం చెందిన విషయం తెల్సిందే .నాగరాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు తోటి ఉద్యోగులు మరియు మహిళా సంఘాలు దాతృత్వాని చాటారు. కుటుంబానికి అండగా నిలిచారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు, వివో ఏలు, మరియు గ్రామ సంఘాలు సమకూర్చిన రూ.11 లక్షలు రూపాయలు మృతి చెందిన నాగరాజు కుటుంబ ఇద్దరు పిల్లలకు చెరో ఐదు లక్షల యాభై వేలు రూపాయలు చొప్పున పోస్టల్ శాఖ ద్వారా ఫిక్సిడ్ డిపాజిట్ చేయించటం జరిగింది. శుక్రవారం డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. సాయి నాథ్ జయచంద్ర గాంధి చేతులమీదుగా మృతిని భార్య భారతికి డిపాజిట్ బాండ్లును అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ వెలుగు ఉద్యోగి మృతి చెందడం చాలా బాధాకమన్నారు. సెర్ప్ సంస్థ నుండి రావలసిన పారితోషకం మరియు ఇన్సూరెన్స్ సకాలంలో వచ్చేలా చూస్తామ న్నారు. ఆ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి నాగేశ్వరరావు, సెర్ప్ ఉద్యోగుల జిల్లా యూనియన్ అధ్యక్షలు దేవ. వరాలబాబు, కార్యదర్శి ముత్తాబత్తుల.వెంకటేశ్వరరావు, కోశాధికారి భూపతి వర్మ, డి. పి. ఎం లు విజయ్ కుమార్, ఏ పి ఎం విజయలక్ష్మి, రమాకాంత్ అర్జున్, విజయ్ వెంకట రమణ, రమేష్, శ్రీను, సత్యవతి, అడ్మిన్ అసిస్టెంట్లు , ఆఫీస్ అసిస్టెంట్లు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.



# నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం

**అమలాపురం ముమ్మిడివరం ఎన్ పవర్ జూన్ 27:**
ముమ్మిడివరం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్పర్సన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ మాట్లాడుతూ హైవే వెంబడి కన్వర్షన్ కట్టకుండా పంట బోదులలు ఆక్రమణలకు గురవుతున్నాయని అధికారులు పట్టించుకోవాలని కోరారు.గతంలో రెవెన్యూ శాఖకి ఫిర్యాదు చేశామని పట్టించుకోలేదని, పంట బోదులలో తూరల ను ఏర్పాటు చేయాలని కోరారు . అక్రమ లేఔట్ ల పై అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నగర పంచాయతీ 20 వార్డులలో శానిటేషన్ లోపించి దోమల బెడద ఎక్కువగా ఉందని , డ్రైన్లు వెంబండి ఫాగింగ్ చేయాలని, దోమల నివారణకు మందులు పిచికారి చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు కోరిక మేరకు మున్సిపల్ శాఖ మంత్రి నాలుగు కోట్ల రూపాయల నిధులతో రోడ్లు నిర్మించు కొనేలా ప్రతిపాదన సిద్ధం చేయమన్నారని ములపర్తి అన్నారు. మరో కౌన్సిలర్ అడబాల సతీష్ మాట్లాడుతూ అయినాపురం రోడ్డు పూర్తిగా పాడైందని , గతంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని, రహదారి నిర్మించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డును నిర్మించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు.



అయినాపురం ఆర్ అండ్ బి రహదారి గుంతలను సరి చేయించాలని, ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నగర పంచాయతీ పరిధిలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కనీసం ఉన్నటువంటి వీధిలైట్లను బాగు చేయించాలని అన్నారు. మరో కౌన్సిలర్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ నగర పంచాయతీకి ఆదాయం లేదంటున్నారని ఆదాయం వచ్చే మార్గాలను అధికారులు దృష్టి పెట్టడం లేదని అన్నారు. చిప్పల పాలెం ప్రాంతంలో సుమారు నాలుగు ఎకరాల పైబడి చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని సర్వే చేయించాలని అధికారులను కోరారు. మరో కౌన్సిలర్ మాదాల నాగసత్య మంగ కుమారి మాట్లాడుతూ 15వ వార్డులో స్మశానవాటికకు వెళ్లే దారి పాడైపోయిందని,కనీసం గ్రావెల్ ఏర్పాటు చేసి, గుంతలను పూడ్చి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. మరో వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడవ వార్డు అగ్రహారం బాడవ లో విద్యుత్ స్తంభాలు రోడ్ల పక్కనే ఉండడంవల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ఒక విద్యుత్ స్తంభమైన మార్చి ప్రజల కష్టాలను గట్టి ఎక్కించాలని కోరారు. పలువురు మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఒక కౌన్సిలర్ భర్త సచివాలయ మహిళా సిబ్బందిని అవమానపరిచారని, దానిని ఖండిస్తున్నామని అన్నారు. అనంతరం బదిలీపై సామర్లకోట వెళ్లిన మేనేజర్ నూకరాజును ఘనంగా సన్మానించారు. పదవి విరమణ చేసిన కాశి జార్జిని కూడా ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ రవి వర్మ, వివిధ శాఖల అధికారులు ,పలువురు కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో వాహనాల తనిఖీలు

### ఎస్సై నరసింహమూర్తి సూచనలతో చట్టపరమైన జాగ్రత్తల పట్ల హితవు






**రాజవొమ్మంగి పెన్ పవర్ జూన్ 27**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వాహనాలపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ఎస్సై నరసింహమూర్తి తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ప్రతి వాహనదారుడూ తాను నడిపే వాహనానికి సంబంధించిన అనుమతి పత్రాలు కలిగి ఉండాలి. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా, పొల్యూషన్ పత్రాలు వాహనంలో తప్పనిసరిగా ఉంచాలి. ఇవి లేకపోతే చట్టం ప్రకారం చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు.తనిఖీల్లో అనేక వాహనాలపై చలాన్లు విధించబడినట్లు సమాచారం. అయితే ఈ తనిఖీల ఉద్దేశ్యం ప్రజలకు ఇబ్బంది కలిగించడం కాదు, వారి భద్రతపై అవగాహన కల్పించడమేనని ఎస్సై నరసింహమూర్తి తెలిపారు."చట్టం ప్రతి ఒక్కరిని కాపాడటానికే ఉంది. పోలీస్ శాఖ ప్రజల మేలు కోసమే పనిచేస్తోంది. వాహనదారులు సహకరించి చట్టం పట్ల గౌరవం చూపిస్తే, సమాజం మరింత సురక్షితంగా ఉంటుంది" అని ఆయన అన్నారు.

## వరదలపై ముందస్తు

# ప్రణాళిక చర్యలు తీసుకుంటున్నాం

### అన్ని విభాగాలతో సమన్వయంగా చర్యలు.. కలెక్టర్ దినేష్ కుమార్

**చింతూరు, పెన్ పవర్, జూన్ 27:**
ఈ ఏడాది ఎజెన్సీ ప్రాంతాల్లో సాధ్యపడే వరదల ప్రబలతను దృష్టిలో పెట్టుకొని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. చింతూరు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో చింతూరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు అపూర్వ భారత్, కట్టా సింహాచలం, ఎఎస్పీ పంకజ్ మీనా, అసిస్టెంట్ కలెక్టర్ కమల చిరంజీవి నాగ వెంకట సతీష్, డీఎఫ్ఓ భవిత్, ఏపీవో జగన్నాథం పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, వరదలు ఎప్పుడు సంభవించినా ఎదుర్కొనేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి, సిబ్బంది నియమించామని తెలిపారు. మూడు నెలల రేషన్ సరఫరా ముందుగానే స్టాక్ పాయింట్లకు తరలిస్తున్నట్టు చెప్పారు. బోట్లు, లాంచీలు, ఆయిల్, మెడికల్ క్యాంపులు, లైఫ్ జాకెట్లు తదితర సహాయక సామగ్రి ఇప్పటికే సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.గత సంవత్సరం వరదల అనుభవాలను పరిగణనలోకి తీసుకొని పునరావాస కేంద్రాలు, ముంపు ప్రాంతాల గణాంకాలు, మందుల నిల్వలు, పారిశుధ్య చర్యలు, జెనరేటర్లు, వైర్లెస్ సెట్లు మొదలైన వాటి స్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ వివరించారు. ఎస్జీవోలు, గ్రామస్థాయి కమిటీలు, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని, తాసిల్దార్లు, ఎంపీడీవోలు 24 గంటలు విధుల్లో ఉండాలని కలెక్టర్






ఆదేశించారు. ప్రజల కోసం వాట్సాప్ గ్రూపుల ఏర్పాటును సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి అంబేద్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నందు, ఉద్యాన శాఖ అధికారి రమేష్, వెలుగు ఏపిడీ దేగలయ్య, డీఎల్పీఓ నరసింహారావు, డాక్టర్ పుల్లయ్య, ఏఎంఓ విజయ భాస్కర్ తదితర అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# సారాయి నిర్మూలనకు సమీక్షా సమావేశం

### అధికారులకు కఠిన సూచనలు

**కాకినాడ, జూన్ 27, పెన్ పవర్**
సారాయి నిర్మూలన లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని, సారాయి రహిత జిల్లాలుగా మార్చుడానికి కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, స్పష్టంగా





ఆదేశించారు.శుక్రవారం జిల్లాకలెక్టరేట్ లోని వివేకానంద హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వ్యాప్తంగా సారాయి నిర్మూలన కోసం అధికారులు చేపట్టిన చర్యలు, ఇంకా చేయవలసిన పనులపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో కాకినాడ డిప్యూటీ కమిషనర్ ఏనుగుల చైతన్య మురళి, అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎం. కృష్ణ కుమారి,ఏఈఎస్ కె. మౌనికతో పాటు అన్ని ప్రాంతాల ఇన్స్పెక్టర్లు, సబ్-ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.సమీక్షలో అధికారులు మాట్లాడుతూ సారాయి ముద్దాయిలను బైండోవర్లుగా చేయాలని, బెల్లం సరఫరా చేసే వ్యక్తులపై గట్టి నిఘా పెట్టి వారిని కూడా బైండోవర్లుగా మార్చాలని సూచించారు.సారాయి వ్యాపారం కొనసాగిస్తున్న ముద్దాయి లపై అవసరమైతే పీపుల్ డేంజరస్ యాక్ట్ (పీడీ యాక్ట్) అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సారాయి నిర్మూలనకు విస్తృత స్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని, సారాయి నిర్మూలన కోసం ప్రభుత్వం తహతహలాడుతున్న ప్రయత్నాలను గ్రామస్థాయిలో ప్రజలకు చేరవేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమీక్షలో సారాయి వ్యాపార నిర్మూలనకు సంబంధించి ఇప్పటికే చేపట్టిన చర్యలు, నమోదైన కేసుల పరిస్థితులు,తదుపరి చర్యలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

# కట్టమూరు పంచాయతీ కార్యదర్శిగా శ్రీనివాస్

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 27 :**
పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మజ్జి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన



సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన కట్టమూరు గ్రామానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, సర్పంచ్, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అందరి సహకారంతో సమన్వయంతో కట్టమూరు మేజర్ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పంచాయితీ పరిధిలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఉప్పిటి బాలరాజు, నంది ఉమామహేశ్వరి, చిక్కాల సాయిరాం, తుమ్మలపల్లి దుర్గారావు, దవులూరి అప్పారావు, గంధం రాజా, కోరెడ్డి సతీష్, తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజలకు

# విశ్వాసం కలిగింది



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్27:**
ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తులసి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి లో అడ్మిషన్లు ఊహించిన దాని కంటే ఎక్కువ జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎం విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడంతో 6వ తరగతిలో ప్రవేశాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.ఇప్పటివరకు 6వ తరగతి కి 145 అడ్మిషన్లు జరిగాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ స్థాయిలో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన పౌష్టిక ఆహారం విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు,స్కూల్ బ్యాగులు, యూనిఫామ్ లు అందిస్తుందన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధనలు అందిస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలలో ముందున్నాయన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మువ్వల లోవ ప్రసాద్, వనమా శ్రీరామ్,ఎ సూరన్న దొర,కె. విద్యాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పరిశీలన



**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 27:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని టీడీపీ నాయకుడు ఉప్పిటి బాలరాజు అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతీ రోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. వంట చేసే వారు పరిశుభ్రత పాటించడంతో పాటు తాజా కూరగాయలనే వంటకు వినియోగించాలని, నాణ్యమైన సరుకులను మాత్రమే వాడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నంది ఉమామహేశ్వరి, తుమ్మలపల్లి దుర్గారావు, దవులూరి అప్పారావు, గంధం రాజా, కోరెడ్డి సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి కిట్లను పరిశీలించిన

# జిల్లా అబ్జర్వర్ అబ్దుల్ ఘని



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**
2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందించనున్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను శుక్రవారం జిల్లా అబ్జర్వర్ అబ్దుల్ ఘని పరిశీలించారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్ వద్ద సిఎమ్ఓ సుబ్రహ్మణ్యం తో కలిసి విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు నాణ్యతను పరీక్షించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారులు బి అప్పాజీ, పి సుబ్బరాజు, సిఆర్ఎంటిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు పలు సూచనలు అందజేశారు.

# కోటిపల్లిలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 27:**
జిల్లా కమ్యూనిటీ మొబైలజేషన్ ఆఫీసర్ బి.వి.వి.సుబ్రహ్మణ్యం మరియు ఎస్ ఆర్ కె వి ఎం స్టూడెంట్ కిట్స్ కోనసీమ జిల్లా ఆబ్జర్వర్ అబ్దుల ఘని శుక్రవారం కే గంగవరం మండలానికి పరిర్యటించారు.విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న విద్యా కిట్స్ పంపిణీని పరిశీలించేందుకు వారు కోటిపల్లి హైస్కూల్‌కి వచ్చారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పంపిణీ చేస్తున్న యూనిఫామ్స్, బ్యాగ్స్, బెల్ట్స్, షూస్, నోటుబుక్స్, టెక్ట్స్ బుక్స్ వంటి సరఫరా సరంజామును పరిశీలించారు. పిల్లలు అందుబాటులో ఉన్న ఈ వనరులను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని, తమ భవిష్యత్‌ను మెరుగుపరచుకోవాలని వారు సూచించారు.అధికారుల పర్యటన సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.



# సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం

**మండపేట. పెన్ పవర్.జూన్ 27 :**
సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం త్వరలో డోర్ టు డోర్ కార్యక్రమం మొదలుకానుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తిచేసుకున్న సంధర్భంగా ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమాలు అలాగే సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేసే ప్రక్రియే



డోర్ టు డోర్ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జ్ లు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, మండలపార్టీ అధ్యక్షులు, గ్రామపార్టీ అధ్యక్షులు, కె.ఎస్.ఎస్ సభ్యులు తమ వంతు భాధ్యతగా ప్రతీ ఇంటిని సందర్శించి "డోర్ టు డోర్" కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సందర్శించిన ఇళ్లను నమోదు చెయ్యడానికి "మై టీడీపీ" అనే యాప్ ను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. అనంతరం ఈ యాప్ ను ఉపయోగించే విధానాలను అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ పలివెల ప్రకాష్ అందరికీ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, మండపేట పట్టణ అధ్యక్షులు మచ్చా నాగు, మండపేట మండల అధ్యక్షులు కర్రి తాతరావు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, వాదా ప్రసాదరావు, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధ్యానంతో మానసిక ఒత్తిడికి చెక్.

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధాకుమారి

**మండపేట. పెన్ పవర్.జూన్ 27 :**
ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకుమారి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి చాంబర్లో ఆమె ధ్యానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో మానసిక ఒత్తిళ్ళ కారణంగానే 99 శాతం రోగాలు వస్తున్నాయని అన్నారు. మానవ శరీరం నాడీ వ్యవస్థ ఆధారంగా పనిచేస్తుంది. ప్రస్తుత జీవనశైలి ఆ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయిస్తే అనేక రోగాల



నుంచి తప్పించుకోవచ్చని తెలియపరిచారు. వారం రోజుల పాటు సహజ యోగ, ధ్యానంపై ఉచిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు రాధా కుమారి చెప్పారు. చైర్‌పర్సన్ నూక దుర్గారాణి మాట్లాడుతూ ధ్యానం అనేది మానసిక వ్యాయామమని, అది ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి పొందడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందుచేత ప్రజలందరూ ధ్యానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్నేని ప్రభావతి, శెట్టి కళ్యాణి, నీలం దుర్గమ్మ, మెప్మా టీఎంసీ పెండ్యాల సుజాత, ఆర్పీలు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ను సత్కరించిన

# టిడిపి నాయకులు

**కూనవరం,పెన్ పవర్,జూన్ 27.**
యోగా దినోత్సవం సందర్భంగా 25 వేల మంది గిరిజన విద్యార్థులతో 108 సూర్య నమస్కారాలు విజయవంతంగా నిర్వహించినందున అల్లూరి జిల్లా పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ఎక్కించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ను తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు,మండల నాయకులు సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో 2024 లో వచ్చిన వరదలకు ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్లను



కూనవరం, వి ఆర్ పురం మండలాలకు నియమించి ప్రభుత్వం తరపున వచ్చిన వరద నష్టపరిహారాన్ని ప్రతి ఒక్కరికి నిత్యవసర వస్తువులు, ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం వరద బాధితులకు అందించడంలో సఫలీకృతులయ్యారని అన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే కలెక్టర్ మనకు చెరువు కావడం చాలా సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు, అభిచర్ల సర్పంచి కారం రాణి, చెలికాని ఉమా,సోడే మధుసూదన్,పారి సోమయ్య,విఆర్ పురం జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే పాలనకు చిరునామా

### ప్రజల చెంతకు వెళ్లిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, జూన్ 27, పెన్ పవర్:**
పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అధికారి ఆమె - చదలవాడ నాగరాణి. పరిపాలనా క్రమశిక్షణకు, మానవీయతకు ప్రతిరూపంగా నిలుస్తూ జిల్లా కలెక్టర్‌గా సేవలందించిన ఆమె, తొలిసారి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుని రెండో ఏడాదిలో అడుగుపెడుతున్నారు.2024 జూన్ 28న కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగరాణికి ఈ జిల్లా కొత్తది కాదు. ఆమెకు గతంలో ఐటిడిఏ పీఓగా, గ్రామీణ ఉపాధి హామీ పనుల డైరెక్టర్‌గా, చేనేత శాఖ, సాంకేతిక విద్యా విభాగాల్లో వివిధ స్థాయిల్లో అనుభవం ఉంది. ఈ అనుభవమే ఆమె పాలనను సమర్థంగా, ప్రజల మన్ననలు పొందేలా మలిచింది. జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దిన కలెక్టర్‌గా ఆమెకు ప్రత్యేక గుర్తింపు లభించింది. "యోగాంధ్ర 2025" ప్రజా భాగస్వామ్య కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి పాలనను ప్రజలతో మిళితం చేశారు.



**ప్రతి చర్యలో మానవీయత**

**చదలవాడ నాగరాణి పాలనకు ప్రత్యేకతా కోణం- మానవత్వం.**

దివ్యాంగ బాలికను ఎత్తుకుని వచ్చిన తల్లిదండ్రులను చూసిన వెంటనే, వారి వద్దకు స్వయంగా వెళ్లి ?15,000 పింఛన్ మంజూరు చేయాలంటూ ఆదేశించడం ఆమె సున్నితమైన హృదయానికి నిదర్శనం.
ఆస్తి వివాదంలో చిక్కుకున్న కుటుంబానికి వైద్యం, పౌష్టికాహారం అందించడమూ ఆమె మనస్సు ఎంత విశాల హృదయం ఉందో ఉందో తెలియజేస్తుంది.
అవార్డులవర్షం- జిల్లాకు గౌరవం..పాలన పరంగా జిల్లా అన్ని రంగాల్లో పురోగతిని చూపుతోంది. ఆరోగ్య కేంద్రాల పనితీరు రాష్ట్రంలోనే అగ్రస్థానాన్ని అందుకోవడమే కాదు, మే నెలలో రాష్ట్రస్థాయి రెడ్ క్రాస్ అవార్డును రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా స్వీకరించడం గర్వకారణం.
అధికారి కాదు - ఆత్మీయతకు చిరునామా... అధికార పదవిలో ఉన్నా "నేను మీతోనే ఉన్నాను" అనే సందేశాన్ని ప్రతి పనిలోనూ ప్రజలకు చాటిచెప్పారు చదలవాడ నాగరాణి. ఆమెకు ఉన్న అధికార భావం కన్నా, అందరికీ అక్కచెల్లెమ్మలా కనిపించే ఆత్మీయత ఆమెను ప్రత్యేకంగా నిలిపింది.రెండో సంవత్సరం పాలనలోకి అడుగుపెడుతున్న ఆమె నాయకత్వంలో పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధి రంగంలో నంబర్ వన్ స్థానాన్ని సాధించాలని ఆశిస్తూ, 'పెన్ పవర్' తరపున కలెక్టర్ చదలవాడ నాగరాణి గారు మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.

# రుడా చైర్మన్ ని కలిసిన టీడీపీ యువగళం నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 27:**
రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసిన తాళ్లపూడి మండల టీడీపీ యువగళం నాయకులు. ఈ సందర్భంగా యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ మాట్లాడుతూరాజకీయ హుందాతనానికి నిదర్శనమై రూడా పరిధిలో ఉన్న ప్రాంతాలను నిత్యం అభివృద్ధి చెయ్యాలనే ఆలోచనత్వతం కలిగిన వ్యక్తి మన బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఆయన్ని కలిసి మాట్లాడిన తరువాత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి అయన నాయకత్వంపై మరింత నమ్మకం ఏర్పడిందని తెలిపారు.

# అసువులు బాసిన అమరవీరులకు నివాళి.



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**
విధినిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో అసువులు బాసిన ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సెన్ జీవన్ల మృతి పట్ల సీనియర్ కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అశువులు బాసిన పోలీసుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు మండలానికి ఎస్సైగా వచ్చిన అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించే ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సెన్ మృతి అందరినీ కలచివేసిందని అన్నారు. ఒక మంచి అధికారిని కోల్పోయామన్నారు. ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు. అనంతరం వారికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలియజేస్తూ మండలంలోని పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సూర్యచంద్ర, న్యాయవాది బూలా మహాలక్ష్మి,కే పూర్ణారెడ్డి, వడ్డి గంగాధర్,గుండపు గోపాలకృష్ణ, గంటా మధు, యర్రంశెట్టి ఏసు దాసు, పండి సురేష్ గౌడ్, సిద్దిరెడ్డి నాగబాబు, కొలపర్తి సురేష్, జెడ్డా పరీష్ బాబు, ఉండమట్ల శివరామ్, పెట్టా రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యవాడలో పశువుల దాణా పంపిణీ

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 27:**
కె గంగవరం మండలం సత్యవాడ సచివాలయంలో శుక్రవారం పశువుల సంక్షేమానికి సంబంధించి ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. పామర్రు పశువుల వైద్యాధికారి ఆధ్వర్యంలో 1000 కిలోల పశువుల దాణా పంపిణీ చేయబడింది.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది రమేష్, తాడాల మాచరావు, తాడాల పెద్ద,సత్యవాడ పశువుల డాక్టర్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.పశుపాలకులు అందించిన ఈ సహాయాన్ని మెచ్చుకుంటూ,పశువుల పోషకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



# చెత్త సేకరణపై అవగాహన కల్పించాలి

**ఎంపీడీఓ రాజు వెల్లడి**



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**

గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన పెంచడం ద్వారా సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని రామచంద్రపుర డివిజనల్ పంచాయతీ అధికారి, ఎంపీడీఓ ఏ రాజు పిలుపునిచ్చారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఎం ఎం.ధనరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన డ్వాక్రా యానిమేటర్లు, సమాఖ్య సభ్యుల సమావేశానికి ఎంపీడీఓ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలను చెత్త రహితంగా తయారు చేసి ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతి రోజు ప్రత్యేక ప్రణాళికతో చెత్త సేకరణను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సంపూర్ణ పారిశుధ్యంపై డ్వాక్రా సంఘాలు గ్రామ పంచాయతీలకు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీఓ రాజు విజ్ఞప్తి చేశారు.

**రుణాలు తీసుకోండిబిసక్రమంగా చెల్లించండి..** మండల వెలుగుశాఖ సహకారంతో అర్హులైన మహిళలందరూ డ్వాక్రా రుణాలు తీసుకోవాలని, అదేవిధంగా సక్రమంగా చెల్లించాలని ఎంపీడీఓ రాజు. ఏపీఎం ధనరాజు కోరారు. అనంతరం గ్రామాల వారీగా స్త్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికవరిని మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా శక్తి సంఘాలను పటిష్ట పరచాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలని ఆయన పేర్కొన్నారు. మండల మహిళా సమాఖ్య కోశాధికారి యర్రంశెట్టి చంద్రకక, సీఏ ఎం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్వామిని పరామర్శించిన

# ప్రముఖ న్యాయవాది కప్పల సునీల్ కుమార్..



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**

గంజాయి కేసులో ముద్దాయిలను చేదించేందుకు హైదరాబాద్ వెళుతుండగా మార్గం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదం విషయం విదితమే. ఈ ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ దొంగ సుబ్రమణ్య స్వామిని మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ పరామర్శించారు. అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వామి ఆరోగ్య పరిస్థితిని సునీల్ అడిగి తెలుసుకున్నారు. దిగులు చెందవద్దు, ఆ ధైర్య పడవద్దని తెలియజేసి మీకు అండగా మేముంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను

# సద్విని చేసుకోవాలి

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 27:**




విద్యార్థులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సోమవరం మాజీ సర్పంచ్ జంపన సీతారామచంద్రవర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం కిర్లంపూడి మండలం సోమవరం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులుకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడమే కాకుండా, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. హెచ్ ఎం మలేశ్వరావు ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ పి వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూతి శ్రీను , గంగిరెడ్డి దొరబాబు,మంచి కంటి శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు జ్యోతుల కోటి పాల్గొని విద్యార్థులకు దుస్తులు,బూట్లు పంపిణీ చేశారు.

# సీజనల్ వ్యాధుల ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి.

**-పెద్దాపురం డిఎల్పిఓ బాలామణి.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 27:**

సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెద్దాపురం డివిజనల్ పంచాయతీ అధికారిణి, బాలమణి కార్యదర్శులు ఆదేశించారు.శుక్రవారం కిర్లంపూడి మండలం పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలమణి మాట్లాడుతూ ఋతుపవనాలు ప్రవేశించినందున, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, మంచినీటి వనరులు సురక్షితంగా ఉండేలా చూడాలని, లోతట్టు ఏరియాలలోనీరు నిల్వ లేకుండా చూడాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎన్ సత్యప్రసాద్,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ లాంఛనాలతో కానిస్టేబుల్

# బ్లెస్సన్ అంత్యక్రియలు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**

విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సుంకర బ్లెస్సెన్ జీవన్(34) మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన ప్రస్తుతం కానిస్టేబుల్ గా ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో పని చేస్తున్నారు. అయితే బుధవారం రాత్రి ఆలమూరు ఎస్సై అశోక్, మరో కానిస్టేబుల్ స్వామి తో కలిసి డ్రైవర్ రమేష్ ను తీసుకుని ఒక గంజాయి కేసులోని నిందితులను చేదించేందుకు హైదరాబాద్ వెళుతుండగా మార్గం మధ్యలో కోదాడ మండలం దుర్గాపురం వద్దకు వచ్చేసరికి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎస్సై అశోక్ తో పాటుగా కానిస్టేబుల్



బ్లెస్సెన్ జీవన్ అక్కడికి అక్కడే మృతి చెందారు. గురువారం రాత్రి సిఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో మృతదేహాలను బంధువులకు అప్పగించారు. బ్లెస్సెన్ జీవన్ బంధువులు, స్నేహితులు, అధికారులు,సందర్శనార్థం మృతదేహాన్ని వారి స్వగృహంలో ఉంచారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు, బంధువులు, స్నేహితులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం ఆలమూరు ఏటిగట్టు సమీపాన ఉన్న గౌతమి గోదావరి నది చెంతన ఉన్న క్రైస్తవ స్మశాన వాటికలో బ్లెస్సెన్ జీవన్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. ఈయనకు తల్లి,ఇద్దరు సోదరులు ఉన్నారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళి మోహన్, సిఐ విద్యాసాగర్, సిఐ శేఖర్ బాబు పోలీస్ సిబ్బంది, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడిపళ్ల అలంకరణలో మావుళ్ళమ్మ

# అమ్మవారు భక్తులకు దర్శనం

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్ 27:**

మండలంలోని మార్టేరులో వేంచేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 111వ మహోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మహోత్సవంలో నాలుగవ రోజు ప్రత్యేక ఆకర్షణగా మామిడిపళ్లతో చేసిన అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ విశిష్ట అలంకరణను శ్రీ గౌరీ శంకర దేవాంగ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మవారి భక్తుడు శ్రీ విజయ దుర్గా ఫ్రూట్



వెలగలేరు (శంకర్) మామిడిపళ్లను అందజేయగా, ఆలయ కమిటీ వారు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మామిడిపళ్ల అలంకరణలో ప్రత్యేకంగా పాల్గొన్న కమిటీ సభ్యులు పిచ్చుక మహేష్, కొడవటి భద్రరావు, కొమ్మాని సాయి, పిచ్చుక పూర్ణవర ప్రసాద్, వట్టం అశోక్, అల్లాడి గిరికుమార్ తదితరులు సేవలు అందించారు. కమిటీ సభ్యులు పిచ్చుక మహేష్ వెల్లడించిన వివరాల ప్రకారం, వచ్చే ఆదివారం (జూన్ 30) సాయంత్రం 5 గంటల నుండి మహా అన్న సమారాధన జరగనుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# సర్పవరం పోలీసులకు పెద్ద సక్సెస్

**23 కిలోల గంజాయి సీజ్..ముగ్గురు అరెస్ట్**





**కాకినాడ, పెన్ పవర్,జూన్ 27 :**

జిల్లాను డ్రగ్ రహితంగా తీర్చిదిద్దడంలో మరో కీలక విజయాన్ని సర్పవరం పోలీసులు సాధించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలతో కాకినాడ ఏ ఎస్ పి దేవరాజ్ మనీష్ పాటిల్, పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ బి. పెద్ది రాజు నేతృత్వంలో సర్పవరం పోలీసులు 23 కిలోల వాణిజ్య పరిమాణ గంజాయి ను సీజ్ చేసి, ముగ్గురిని అరెస్ట్ చేశారు. అరెస్టైన నిందితులు వివరాలు ఇలా ఉన్నాయి:చల్లా నాగ శివ మనికంఠ ఏ చిప్ నాని (23) ఆశోక్ నగర్, కాకినాడ. మద్దాల ఉదయ్ కుమార్ ఏ ఉదయ్ (29) మధురానగర్, కాకినాడ. యేనుగుపల్లి రాజు ఏ అభయ్ (27) %-% ఎస్సీ పేట, గైగోలుపాడు.వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు:23 కిలోల గంజాయి, గంజాయి రవాణాకు వాడిన ఏపీ 39 %+u% 4682 స్విఫ్ట్ డిజైర్ కార్.పోలీసులు తెలిపిన వివరాలు:సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ కుమార్ నేతృత్వంలో వసంతనగర్లో రైడ్ నిర్వహించగా నిందితుల వద్ద గంజాయి గుర్తించి సీజ్ చేశారు. ఎ-1 వద్ద: 8 కిలోలు, ఎ-2 వద్ద: 8 కిలోలు,ఎ-3 వద్ద: 7 కిలోలు స్వాధీనం చేసుకున్నారు.ఎన్ డి పి ఎస్ చట్టం అండర్ సెక్షన్ 8(సి) రెడ్ విత్ 20,(బి)(%ఊఊ%)( సి), బి ఎన్ ఎస్ సెక్షన్ 111(2)(బి) కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ పంపారు. క్రిమినల్ చరిత్ర:నిందితులు మర్డర్, దొంగతనాలు,ఇంటి చోరీలు, ఎన్ డి పి ఎస్ కేసుల వంటి పలు నేరాలలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులున్నవారని పోలీసులు తెలిపారు.వీరు ఆర్గనైజ్డ్ క్రైమ్ సిండికేట్లతో అనుబంధం కలిగి నేరాలు చేస్తున్నట్లు వెల్లడించారు.తప్పించుకున్న ఎ-4 కోసం గాలింపు కొనసాగుతోంది. జిల్లా పోలీసులు డ్రగ్ రహిత జిల్లా సాధనలో కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు.

# ఎంపీడీవో రాజుకు ఘన సత్కారం




**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 27**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి డిఎల్పిఓ, ఎంపీడీవో ఏ.రాజుకు మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘన సత్కారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగ డే కార్యక్రమాలను ప్రజలలోకి అత్యంత వేగవంతంగా తీసుకుని వెళ్లి అవగాహన కల్పించిన సేవలకు గాను గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవ అవార్డు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా అందుకున్న విషయం విధితమే. దీంతో ఏపిఎం ఎం ధనరాజు సమక్షంలో మహిళ సమాఖ్య వివోఏలు డ్వాక్రా సంఘాల నేతలు దుస్సాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. అలాగే ఆయన మరిన్ని అవార్డులు తీసుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారంతా ఆకాంక్షించారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై సీపీఎం చొరవ...

**కార్మికుల బాధలు అడిగి తెలుసుకున్న సీపీఎం నేత లోకనాథం.. ఏజెన్సీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీపీఎం కృషి..**

**జీతభత్యాల సమస్యలు పరిష్కరించాలన్న లోకనాథం.. పారిశుద్ధ్య కార్మికులకు మద్దతుగా సీపీఎం ఉద్యమం..**





**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూన్27:**

ఏజెన్సీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం పార్టీ దృష్టిసారించింది.శుక్రవారం రంపచోడవరంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమై, వారి బాధలను అడిగి తెలుసుకున్నారు.కార్మికులు విధులు నిర్వర్తించేటప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామ పంచాయతీల ద్వారా జీతభత్యాలు సకాలంలో అందుతున్నాయా అనే విషయాలను లోకనాథం విచారించారు.ప్రస్తుత పరిస్థితుల్లో జీవనోపాధి కష్టసాధ్యమవుతుందన్న కార్మికుల వేదనను ఆయన గమనించారు.పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి,వారి బతుకులు మెరుగుపరచే దిశగా చర్యలు తీసుకోవాలని లోకనాథం కోరారు.మౌలిక వసతులు, నిత్యావసరాల కొరత వంటి అంశాల్లో తగిన చర్యలు తీసుకునేలా సీపీఎం ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# ఎడిటర్ వ్యూ

## కమలం కన్ను పడిందా?

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పొలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు.

**మోదీ మొదలు...**

ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.

**జగన్ పర్యటనల్లో...**

వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు.

**నివేదికలు అందాయా?**

జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజెన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- మొదటి పేజీ తరువాయి

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

## వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

- మొదటి పేజీ తరువాయి

జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ...

థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- మొదటి పేజీ తరువాయి

జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.

కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- మొదటి పేజీ తరువాయి

మధ్య ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వాళ్లు ఎక్కడున్నా నెంబర్ వన్ గా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రవికుమార్ తెలిపారు. కేవలం ఉద్యోగులుగానే ఉన్న ప్రవాసులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళతామన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శిక్షణా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. వివిధ దేశాల్లోని ప్రభుత్వ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అమరావతిలో రూ.950 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎన్నారై ఐకానిక్ టవర్ నిర్మాణాన్ని రాబోయే రెండేళ్లలో పూర్తి చేస్తామని వేమూరు రవికుమార్ హామీ ఇచ్చారు. ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను అందుబాటులోకి తెస్తామని, దీనికి ఏపీఎన్ఆర్టీ ఒక వారధిగా పనిచేస్తుందని అన్నారు. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు శ్రీవారి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నారైల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీఎన్ఆర్టీ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నారై వ్యవహారాలపై మంచి పట్టున్న రవికుమార్ నియామకం శుభపరిణామమని, ఆయనకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, ఏపీఎస్ఎస్డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ గణేశ్ కుమార్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ సీఈవో హేమలత రాణి, ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్లు శేషబాబు కాసూరి, శాంతి,

ఎన్నారై టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ రవి, ఎన్నారై టీడీపీ కువైట్ విభాగం అధ్యక్షుడు నాగేంద్ర బాబు అక్కిలి, ఎన్నారై మురళీ రాపాకతో పాటు పలువురు ఎన్నారైలు, నాయకులు పాల్గొన్నారు.

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

- మొదటి పేజీ తరువాయి

దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం.ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

## ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో భాగంగా కమిషనర్ విజయరామరాజు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నియామకాలు చేపట్టేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలతో గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ, విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. దీంతో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ వైఖరిని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించాయి.

విద్యాశాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, విద్యాశాఖ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో జాప్యానికి గల కారణాలను వివరించాలని కమిషనర్‌ను ఆదేశించింది.

ఈ నేపథ్యంలో, జులై 11వ తేదీన వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కావాలని కమిషనర్ విజయరామరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

లెబనాన్‌లోని పర్వత ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా తమ వైమానిక దళం ఈ దాడులు జరిపిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన కీలక ఆయుధాగారాలను ధ్వంసం చేశామని వారు వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా దాడులు చేయడంతోనే ఈ ప్రతిదాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

**భారీ నష్టం.. శిథిలాల కింద ప్రజలు**

ఇజ్రాయెల్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబుల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, ఈ ఘటనలో పలువురు పాలస్తీనియన్లు గాయపడ్డారని లెబనాన్ వార్తా సంస్థలు నివేదించాయి. బాంబుల తీవ్రతకు కూలిన భవనాల శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు తెలిపారు.

## ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**అసలేం జరిగింది?**

ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ఇరాన్‌పై జరిపిన దాడుల గురించి ప్రస్తావించారు. అమెరికా నిఘా వర్గాలు అంచనా వేసినట్లుగా ఇరాన్ అణు కార్యక్రమం కేవలం కొన్ని నెలలు మాత్రమే వెనక్కి వెళ్లలేదని, దశాబ్దాల పాటు కోలుకోలేనంతగా దెబ్బతీశామని ఆయన వాదించారు. ఈ క్రమంలో, "ఆ దాడితో యుద్ధం ముగిసింది. నేను హిరోషిమా, నాగసాకి ఉదాహరణలు వాడాలనుకోవడం లేదు, కానీ ఇరాన్ పై దాడి కూడా దాదాపు అలాంటిదే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**భగ్గుమన్న జపాన్**

ట్రంప్ చేసిన ఈ పోలికపై జపాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రపంచంలో అణుదాడికి గురైన ఏకైక దేశంగా జపాన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. 1945 ఆగస్టులో జరిగిన ఈ దాడుల్లో సుమారు 1,40,000 మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది ఇప్పటికీ ఆనాటి గాయాల తాలూకు ఆరోగ్య సమస్యలతో జీవిస్తున్నారు.

ఈ వ్యాఖ్యలపై నాగసాకి నగర మేయర్ షిరో సుజుకి స్పందిస్తూ, "ట్రంప్ వ్యాఖ్యలు అణుబాంబు దాడిని సమర్థించేలా ఉన్నాయి. బాంబు దాడికి గురైన నగరం తరఫున ఇది మాకు చాలా విచారకరం" అని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, అణుబాధితుల హక్కుల సంస్థ 'నిహాన్ హిడాంక్యో' సహ-అధ్యక్షుడు మిమాకి తోషియుకి కూడా ట్రంప్ మాటలను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సంస్థకు చెందిన మరో బాధితురాలు టెరుకో యోకోయామా మాట్లాడుతూ, నాకు తీవ్రమైన ఆగ్రహం కలుగుతోంది అని వ్యాఖ్యానించారు.

**నిరసనలు, తీర్మానాలు**

ట్రంప్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు హిరోషిమాలో బాధితులు, పౌరులు నిరసన ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, హిరోషిమా చట్టసభ సభ్యులు అణ్వాయుధాల వినియోగాన్ని సమర్థించే ఎలాంటి ప్రకటననైనా తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని సాయుధ ఘర్షణలను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఈ విషయంపై జపాన్ ప్రభుత్వం అధికారికంగా ఫిర్యాదు చేస్తుందా అని ప్రశ్నించగా, జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హయాషి యోషిమాస స్పందిస్తూ.. "అణుబాంబుల విషయంలో మా వైఖరిని వాషింగ్టన్‌కు పదేపదే స్పష్టం చేశాం" అని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-జపాన్ సంబంధాలలో ఉన్న సున్నితమైన చారిత్రక అంశాన్ని మరోసారి చర్చకు తీసుకువచ్చాయి.

## చట్టి గ్రామం తరపున వరద

# సహాయ చర్యలపై వినతిపత్రం



**చింతూరు, పెన్ పవర్ జూన్ 27:**
చింతూరు ఐటీడీఏలో జరిగిన ముందస్తు వరద సమీక్ష సమావేశంలో చట్టి పంచాయతీ సర్పంచ్ రవ్వ భద్రమ్మ, గ్రామ ప్రతినిధులు తుర్రం చినముత్తయ్య, పొడియం రామకృష్ణ, తుర్రం నీలరాజు బేడే సతీష్ తదితరులు వరద సమయంలో గ్రామానికి అవసరమయ్యే చర్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిలో తాత్కాలిక పునరావాస షెడ్లు నిర్మాణం, ఇంటి సామాగ్రి తరలింపునకు ట్రాక్టర్లు, కుటుంబాలకు బరకాల పంపిణీ, నిత్యావసరాలు, మెడికల్ సదుపాయాలు, విద్యుత్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, హెల్ప్‌లైన్ ఏర్పాటు, స్కూల్‌లో వంటసామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పోలవరం 41.15 కాంటూరు పరిధిలో గ్రామాలకు అర్హత అంశాన్ని పరిశీలించి, అధికారుల విభజన ముంపు సమయంలో గ్రామంలోనే ఉండేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఒక వ్యక్తిపై బైండోవర్ కేసు నమోదు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 27:**
ఒక వ్యక్తి పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు కిర్లంపూడి తహసీల్దార్,జె చిరంజీవి తెలిపారు. అయన తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామానికి చెందిన కె.కె ఆర్ బాబు అను ఆసామి కోడి పందాల నిమిత్తం కోడి పుంజులకు కత్తులు కడుతున్నాడు అనే విషయంపై మా వద్దకు హాజరు పరచగా సత్ప్రవర్తన కోసం బైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కోడిపందాలకు జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు.

## రంపచోడవరం అభివృద్ధిపై సీఎం చంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్27:**
రంపచోడవరం నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి కలిసి వినతిపత్రం అందించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె సమగ్రంగా వివరించారు. ఈ సమావేశానికి తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ కూడా హాజరయ్యారు. రోడ్లు, త్రాగునీరు, విద్యుత్,ఆరోగ్య సేవల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్యలపై ఆరా తీసి సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు పటిష్ట సేవలందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత బలోపేతం చేయనున్నట్లు సీఎం హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే శిరీష పేర్కొన్నారు.

## తల్లికి వందనం సంక్షేమ పథకాలు అంగన్వాడి కార్యకర్తలకు ఇవ్వాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్

**టీ నర్సాపురం, పెన్ పవర్' జూన్ 27:**
ఎస్సీ దళిత అంగన్వాడీ కార్యకర్తలపై తిరుమల దేవి పేట సచివాలయం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని తల్లికి వందనం సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింప చేయాలని సర్కులర్ 16 50 1 65 అప్పుడున్న వైయస్సార్ ప్రభుత్వం 19 4 2023 వ తారీఖున సర్కిల్ జారీ చేశారు. అప్పుడు అమ్మబడి అంగన్వాడీ కార్యకర్త పిల్లలకు వచ్చాయి అదే పిల్లలకు తిరుమల దేవి పేట సచివాలయం ఎల్ఫెర్ ఆఫీసర్ ఈ సర్కులర్ వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిందని ఇప్పుడు ఉన్న ప్రభుత్వంలో వర్తించదు అని చెప్పటం జరిగిందని, ఇది కక్ష సాధింపు చర్య,అంగన్వాడీ కార్యకర్తలపై సాధిస్తున్నారని కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ ఫ్రాన్సిస్ అన్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ అని ఈ ప్రభుత్వంలో వర్తించదని నేను నమోదు చేయను, పిల్లలకి వచ్చే తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయకుండా అంగన్వాడి కార్యకర్తలపై వివక్షత చూపిస్తున్న సచివాలయం వెల్ఫేర్ అధికారులపై శాఖా పరమైన దర్యాప్తు జరిపించాలని ఏ ఫ్రాన్సిస్ అన్నారు 2,50,000 వరకు రేషన్ కార్డు ఆదాయ పరిమితని అంగన్వాడీ కార్యకర్తలకు తెల్ల రేషన్ కార్డు ఆదాయపరిమితి 250000 గా అంగన్వాడి కార్యకర్తలకు వస్తున్న జీతం సంవత్సరానికి రూ. 135,000 సర్కిలర్లో క్లియర్గా ఆదాయం లోబడి అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం పొందే ఉద్యోగులుగా అనే పిలవబడే వారికి సంక్షేమ పథకాలు వర్తించాలని సర్కులర్ లో క్లియర్ గా ఉంటే సర్కులర్ చదవకుండా క్లియర్గా అర్థం చేసుకోకుండా సచివాలయం వెల్ఫేర్ ఆఫీసర్ అంగన్వాడీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఫ్రాన్సిస్ అన్నారు ఎంపీడీవో అధికారులు మండల స్థాయి అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజా సంఘాల ఐక్యం చేసి ఆందోళన చేస్తామని ఫ్రాన్సిస్ తెలిపారు.

## విద్యా వ్యవస్థలో రాజకీయ రంగు కనపడ కూడదు: ఎమ్మెల్యే సత్య ప్రభ

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 27:**
ప్రశాంతమైన, పవిత్రమైన విద్యావ్యవస్థలో రాజకీయరంగు కనపడకూడదు అని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయబడింది. ఈ మేరకు పాఠశాలలో నూతనంగా అదనపు తరగతి గదుల నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పాఠశాల విద్యా కమిటీ ప్రత్యేక సభా వేదికను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ తొలుత నూతన భవన నిర్మాణ సముదాయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థకు రాజకీయ రంగు పులమడమే కాక, నాడు నేడు



కార్యక్రమం ద్వారా స్కూల్ బిల్డింగుల నిర్మాణంలో అడ్డంగా దోచుకున్నారన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం, విద్యా వ్యవస్థకు మహర్దశ పట్టింది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగాల నియామకాలకు ఎన్ డి ఏ ప్రభుత్వం సంకల్పించి, నియామక ప్రక్రియ జరుగుతుంది అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగస్తులకు సకాలంలోనే జీతాలు చెల్లిస్తుండడం రాష్ట్ర ప్రభుత్వ గొప్పదనం కాదా అన్నారు.



## మందపల్లి దేవస్థానం భూములుకు టెండరు-కం- బహిరంగ వేలంపాటలు

**కొత్తపేట,పెన్ పవర్,జూన్27**



డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం,శ్రీ వేణు గోపాల స్వామి వారి దేవస్థానం నందు టెండరు-కం- బహిరంగ వేలంపాటలు శుక్రవారం నిర్వహించారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లును కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనరు డి. సురేష్ బాబు పర్యవేక్షణ చేశారు. ఈసందర్భంగా దేవస్థానం తాలూకు ఎ.14.71 సెంట్లు వ్యవసాయ భూములుకు గత సంవత్సరం 3లక్షల56వేలు రూపాయలు శిస్తు ఉండగా,2025నుండి28 సంవత్సరాలకు అనగా 3సంవత్సరాలకు 4లక్షల44వేల రూపాయలు ఆదాయం వచ్చింది. దీంతో ఆలయానికి 88 వేల ఆదాయం పెరిగినది. భక్తుల సామాన్లు భద్రపరచు క్లాక్ రూంకు రెంటు ,వాహనాల పార్కింగ్ నకు లైసెన్సు హక్కునకు గత సంవత్సరమునకు 1లక్ష14వేల5వందల రూపాయలు ఉండగా ఈ సంవత్సరం 1లక్ష60వేల5వందల రూపాయలు వచ్చినది. దీంతో46వేల రూపాయలు అధనంగా వచ్చింది. ఈ వేలంపాటలకు పర్యవేక్షణాధికారిగా ఎం. రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్1, ఉప్పలపాటి జానకియమ్మ సత్రం, పొడగట్లపల్లి వారు, మందపల్లి ఎంపిటీసి శ్రీ సిద్ధంశెట్టి సత్యనారాయణ, గ్రామస్తుల సమక్షంలో వేలంపాట నిర్వహించబడినదని కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనరు డి. సురేష్ బాబు తెలిపారు.



## పంట కాల వెంబడి ఆక్రమణలను గుర్తించండి

**అమలాపురం పెన్ పవర్ జూన్ 27:**
జిల్లాలో పంట కాలువలు వెంబడి ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగింపుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు జలవనల శాఖ ఇంజనీర్లు మూడు రెవెన్యూ డివిజన్ల రెవెన్యూ డివిజన్ అధికా రులతో సమావేశం నిర్వహించి జిల్లాలో జల వనరుల శాఖ పరిధిలో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటి తొలగింపుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆమె ఆదేశించారు. ఆక్రమణల మూలంగా ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆర్డీవోలు జలవనరుల శాఖ ఇంజనీర్ల సమన్వ యంతో ఆక్రమణలు తొలగింపుకు చర్యలు వేగవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి కే మాధవి, పి శ్రీకర్ బి అఖిల జల వనరుల శాఖ ఇంజనీర్లు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.






## షెడ్యూల్ కులాల తెగలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

### కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ జూన్ 27:**
షెడ్యూల్ కులాలు తెగల వారిపై అన్యాయంగా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు 2025 లో రెండో త్రైమా సానికి సంబంధించి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగ తాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయా లన్నారు కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటిక ప్పుడు జారీ చేయాలన్నా రు. నిజమైన బాధితుల కు న్యాయం జరిగిన ప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవేరుతుంద న్నారు. ఎస్సి, ఎస్టి వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యా య, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గత సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలను సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి వివరిం చారు ఈ త్రైమాస కాలంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగు ణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాల ను అధికారులు పటిష్టం గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విషయం లో జాప్యం జరగకుండా పటిష్టంగా అమలు చే యాలన్నారు. శాంతియు తమైన సామరస్యమైన పౌరజీవనాన్ని పెంపొందిం చేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారా ల నుండి రక్షణ పొందేం దుకు ఈ చట్టం రూపొందించబడిందన్నారు .షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరి ష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ పోలీస్ న్యాయవ్యవస్థ లు కృషి చేయాలన్నారు.

# రైతులకు విధేయత గల ప్రభుత్వం మన ప్రభుత్వం

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గిడ్డి

**అమలాపురం పెన్ పవర్ జూన్ 27:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగినది. సమావేశంలో ముఖ్య అతిథిగా పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విధేయత గల ప్రభుత్వం అన్నారు .ఈ సమావేశంలో మండలంలోని వివిధ శాఖలు అధికారులు తమ ప్రగతి నివేదికలను, ప్రభుత్వం ద్వారా పథకములను, ఎంతమందికి లబ్ధి చేకూరినది, ప్రభుత్వం చేయు సంక్షేమ పథకములను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి అధికారి వివరముగా సమావేశమునకు హాజరైన ప్రజాప్రతినిధులకు తెలిపినారు. ప్రజా ప్రతినిధులు తమ తమ గ్రామ సమస్యలను ,మండల సమస్యలను ప్రభుత్వం చేయు అభివృద్ధి కార్యక్రమాలను వివరముగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారి ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలు చేయుటకు రైతులు యొక్క వివరములను పూర్తిస్థాయిలో సేకరించి ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి చేకూరేలా కృషి చేస్తుందని వివరణ సభకు ఇచ్చు సందర్భంలో జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు తమ ప్రభుత్వం టైములో అందరూ రైతులకు లబ్ధి చేకూర్చడం జరిగినదని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు మేలు చేయడం లేదని, ఇప్పటివరకు రైతులకు ప్రకటించిన అన్నదాత సుఖీభవ లబ్ధి రైతులకు వేయలేదని, ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నవని జగన్ ప్రభుత్వ టైంలో ఎన్నో లబ్ధి కార్యక్రమములు చేయుట జరిగినదని తెలపగా, మాగం ఎంపిటిసి మహేష్ ,వీరవల్లి పాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు, కొండకుదురు సర్పంచ్ మేడిది ప్రసాద్ జెడ్పిటిసి మాటలను తప్పుపడుతూ వైసీపీ ప్రభుత్వంలో రైతులందరు కు లబ్ధి చేకూరలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోయినారని, రైతులు దగ్గర ధాన్యం కొని సంవత్సరాలు తరబడి రైతు ఖాతాలో వేయలేదని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు ఖాతాలో ధాన్యం డబ్బులు వేయించడం జరిగినదని, ప్రస్తుత ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతే రాజుగా చేయాలని రైతులు యొక్క దీవెనలతో అధికారంలోకి రావడం జరిగినదని, రైతులను మోసం చేయడం గత ప్రభుత్వం అధికారం కోల్పోయినదని, ప్రస్తుత ప్రభుత్వ సమయంలో ప్రతి ఒక్కరికి, ప్రతి రైతు బాగుండాలని, ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీ ఇచ్చి రైతుకు అందుబాటులో ఉండి , రైతుకు ఉపయోగపడేలా ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నదని వివరణ ఇచ్చినారు. జడ్పిటిసి సభ్యులు మరియు ఉమ్మడి పార్టీ ప్రజాప్రతినిధులు ఒకరికొకరు ఘర్షణ వాతావరణం ఏర్పరచుకొనుగా ఎంపీడీవో జీ. సరోవర్ కలుగజేసుకుని ప్రస్తుతం చేయు పనులను సవివరముగా సభకు నివేదించడం జరుగుతుందని కాబట్టి సభా నియమాల ప్రకారం సభను సక్రమంగా జరిగేలా సహకరించాలని కోరగా, ఇరుపక్ష సభ్యులు సభా కార్యక్రమములో ప్రజా సమస్యలపై చర్చించినారు, ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అధికారులందరూ కూడా సమావేశంలో సభ్యులు అడిగిన సమాధానంలకు సరైన వివరణ ఇచ్చి మరలా సమావేశంలో రాకుండా చూడాలని, సమావేశమునకు పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చుటకు సన్నిధిలై అధికారులు రావాలని, అదేవిధంగా ప్రజా ప్రతినిధులు కూడా సభా మర్యాదలను కాపాడుతూ



సమస్యలను మీరే స్వయంగా పరిష్కరించాలని దాని వలన ప్రజలలో మీకు మంచి గుర్తింపు వస్తుందని, విద్యుత్ శాఖ ఏ .ఈ ప్రజలకు ఏ విధమైన ప్రభుత్వ సర్వేసులు సక్రమంగా చేయుటలేదని మండలంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నవని వాటిని విద్యుత్ శాఖ పై అధికారులు దృష్టిలో పెట్టి, వాటిని ఒక్కరోజు మండలం నకు రప్పించి ఒక్కరోజు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను నివారించడం జరుగుతున్నదని, తాసిల్దారు వారు సర్టిఫికెట్ను ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైనది కాబట్టి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వారికి అందించిన సర్వీసులు చేయాలని, డ్రోక్రా అధికారులు డ్వాక్రా మహిళల దగ్గర నుండి తీసుకున్న డబ్బులకు తప్పనిసరిగా రసీదులు వారికి కాగితపూర్వకముగా ఇవ్వాలని , ముఖ్యంగా పంచాయతీరాజ్ ,వైద్య ఆరోగ్య శాఖ వారు శానిటేషన్ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినది కావున అంటువ్యాధులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, జడ్పిటిసి సభ్యులు రైతులకు మా ప్రభుత్వం ఏదో అన్యాయం చేసినదని మాట్లాడినారు. కానీ మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వం. ప్రజలచే ప్రజల కొరకు ప్రజావిశ్వాసం పొందిన ప్రభుత్వమని, రైతుల యొక్క విధేయతతో విజయం సాధించిన ప్రభుత్వమని, గత జగన్ ప్రభుత్వంలో రైతుల దగ్గర సేకరించిన ధాన్యమును డబ్బులు వెయ్యలేదని, మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు వేయడం జరిగినదని, రైతుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఎంతో గత ప్రభుత్వంలో నష్టపోయినారని, వైసీపీ ప్రభుత్వం ఎన్నో దాష్టకాలు చేసి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి, రాష్ట్ర అభివృద్ధిని కుంటి పడేలా చేసిన విషయాన్ని ప్రజలు గ్రహించి 11 సీట్లకే పరిమితం చేసి, మా ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించినారని ,ఈ విషయాన్ని జడ్పిటిసి సభ్యులు గ్రహించాలని, ప్రజా తీర్పు లేని ప్రభుత్వాలు మన జాలవని, ముఖ్యమంత్రి చంద్రబాబు




నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యొక్క ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రస్తుతం అభివృద్ధిని ,రాష్ట్రాన్ని ప్రజలను పక్కదారు పట్టేలా జగన్ ఎన్నో కుయుక్తులు చేయుచున్నారని, ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్న మా ప్రభుత్వాన్నికి ఏదోలా చెడ్డ రావాలని వైసిపి పార్టీ ప్రయత్నిస్తుందని ,ప్రజలు విషయాన్ని గ్రహిస్తున్నారని తెలుసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రతి రైతుకు ప్రభుత్వ ఫలాలు అందేలా అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ప్రతి అర్హత ఉన్న రైతుకు అందేలా ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని సదరు విషయాన్ని జడ్పిటిసి సభ్యులు గ్రహించాలని తెలిపినారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉండి అన్ని వేళలో అందుబాటులో ఉండడం జరుగుతుందని, మీ అందరి యొక్క దీవెనలతో ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేయడానికి తన కర్తవ్యం గా భావించడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రభుత్వ యొక్క సంక్షేమ కార్యక్రమాల్ని, ప్రభుత్వ యొక్క లక్ష్యాన్ని అధికారులు ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరినారు. సమావేశం అనంతరం శాసనసభ్యులు ఎంపీడీవో కార్యాలయం నుండి ముక్తేశ్వరం నాలుగు రోడ్ల జంక్షన్ వరకు పాదయాత్ర ద్వారా నడిచి ముక్తేశ్వరం లో ఉన్నటువంటి సమస్యలను ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారుల ద్వారా తెలుసుకొని ఉన్నారు. చెరువులను తవ్వి తమ పంట చేను పండకుండా చేయుచున్నారని రైతులు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు విజ్ఞాపన పత్రం ఇచ్చి ఉన్నారు. సమావేశంలో జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీడీవో జి సరోవర్, తాసిల్దార్ విద్యాపతి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీవాణి బెహరా, అయినవిల్లి పోలీస్ అధికారి, మండల విద్యాధికారి శ్రీనివాస్, మండలం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సూపరింటెంట్ కుమారి లక్ష్మి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.